# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 167 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 25 - జూన్- 2025


## బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం



## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... అభ్యర్థి ఎంపికపై

# ఎవరూ మాట్లాడొద్దు.. సీఎం ఆదేశం

- జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాల్సిందే అని మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు.
- అలాగే అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని సీఎం ఆదేశించారు.
- జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందరినీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పజెప్పారు.

హైదరాబాద్, జూన్ 24: గాంధీభవన్‌లో జరిగిన పీఏసీ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై




చర్చించారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ జరిగింది. ఈ ఉప ఎన్నికలో గెలవాల్సిందే అని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందరినీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. ఇక.. అభ్యర్థి ఎంపికకు సంబంధించి గత కొన్ని రోజులుగా చర్చ నడుస్తోంది. తామే అభ్యర్థులమంటూ కొంతమంది తేల్చిచెబుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని చెప్పారు. అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని సీఎం ఆదేశించారు. ఏ ఎన్నిక జరిగినా ఒకే ప్రక్రియ ప్రకారం అభ్యర్థి ఎంపిక ఉంటుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కూడా మిగతా..2లో

# పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదు..

## నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

- మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా నేతలు అందరూ కలిసి పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.
- పార్టీ కమిటీల్లో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవెల్లో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు.
- పని చేస్తేనే పదవులు వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలిచేలా ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.




హైదరాబాద్: ఇన్‌చార్జ్ మంత్రుల పనితీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే బాధ్యత ఇన్‌చార్జ్ మంత్రులకు అప్పగించినా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలిచేలా ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు నిధులు ఇచ్చామని, వాటిని సరిగ్గా ఎందుకు ఆయా జిల్లాల్లో ఉపయోగించడం లేదని ముఖ్యమంత్రి

## మహారాష్ట్ర ఎన్నికలు చట్టప్రకారమే జరిగాయ్?- డౌట్ ఉంటే వచ్చి కలవండి- క్లారిటీ ఇస్తాం




- పోలింగ్? స్టేషన్?లలోని సీసీ పుటేజీలను విడుదల చేయలేము
- అది ఓటర్ల గోప్యతకు భంగం కలిగించినట్లే: ఎలక్షన్ కమిషన్?

మహారాష్ట్రలో 2024లో జరిగిన ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్? పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీ చేసిన ఆరోపణలపై ఎలక్షన్? కమిషన్ అధికారికంగా స్పందించింది.

## ఆ విమానం బ్లాక్ బాక్స్ ను విదేశాలకు పంపలేదు




- అహ్మదాబాద్ విమాన ప్రమాద బ్లాక్ బాక్స్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు క్లారిటీ
- బ్లాక్ బాక్స్ విదేశాలకు పంపారన్నది కేవలం ఊహాగానాలేనని వెల్లడి
- భారత్‌లోనే ఏఏఐబీ ఆధ్వర్యంలో బ్లాక్ బాక్స్ విశ్లేషణ జరుగుతోందని స్పష్టం
- ప్రమాద కారణాలపై దర్యాప్తునకు ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు

# ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ..

- ఏపీ కేబినెట్‌లో పోలవరం-బనకచర్లపై అంతర్గత చర్చ జరిగింది.
- వరద జలాలను మాత్రమే ఏపీ వాడుకుంటుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.
- సముద్రంలోకి వృథాగా పోతున్న 3వేల టీఎంసీలను మాత్రమే ఏపీ వాడుకుంటుందని తెలిపారు.
- వరద జలాలను తెలంగాణ కూడా వాడుకోవచ్చని తమకు అభ్యంతరం లేదని సీఎం చంద్రబాబు తేల్చిచెప్పారు.
- రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.
- తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ ఇవాళ(మంగళవారం) ఏపీ సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు మంత్రి మండలితో చర్చించారు. పలు అంశాలపై చర్చించిన తర్వాత మంత్రివర్గం ఆమోదం తెలపింది. మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని రెండో విడత భూసేకరణను ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. నిన్న(సోమవారం) తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని అన్నారు. ఏపీ కూడా మన వాదనలు వినిపించాలని సూచించారు సీఎం చంద్రబాబు. మిగతా..2లో

## బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే





- వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన ఘటనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- ఘటనపై అత్యవసరంగా విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశం
- స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న విద్యార్థులతో కలెక్టరేట్ వద్ద నిరసన చేయించారు.

అమరావతి: వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం

## శ్రీశైలంలో బుల్లెట్లు లభ్యం - ఆలయ భద్రతపై ఆందోళన

- లోపాలు సరిదిద్దుకోని వైనం
- బాంబులు, బుల్లెట్?లు లభించడంతో సంచలనం
- రాష్ట్రంలో తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం గుర్తింపు
- శ్రీశైలం, సున్నిపెంట ప్రాంతాలు నల్లమల అటవీ పరిధిలో ఉన్నందున,
- అక్కడ మాజీ మావోయిస్టుల హవా నడుస్తోందన్న ఆరోపణలు


శ్రీశైలం: శ్రీశైలంలోని ప్రధాన ఆలయం సమీపంలో ఉన్న వాసవి సత్రానికి ఎదురుగా ఉన్న రోడ్డు డివైడర్?పై బాంబులు, బుల్లెట్?లు లభించడంతో రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. శ్రీశైలానికి వచ్చే ప్రముఖులందరూ వాసవి సత్రానికి సమీపంలోని శ్రీ కృష్ణ దేవరాయ గోపురం ప్రధాన ద్వారం వద్ద తమ వాహనాలను మిగతా..2లో




## ఇరాన్‌కు మా పూర్తి మద్దతు, అణుకేంద్రాలపై దాడులను ఖండిస్తున్నాం: రష్యా

- ఇరాన్‌కు మద్దతు విషయంలో
- తమ వైఖరి స్పష్టమని రష్యా ప్రకటన
- టెహ్రాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం
- మరింత బలోపేతం చేసుకుంటామని వెల్లడి
- ఇరాన్ అణుకేంద్రాలపై ఇజ్రాయెల్,
- అమెరికా దాడులను తీవ్రంగా ఖండించిన రష్యా

ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని రష్యా స్పష్టం చేసింది. ఈ విషయంలో టెహ్రాన్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని, మిగతా..2లో




## అమెరికా సైనిక స్థావరాలపై

# దాడి చేసే ధైర్యం ఏ దేశం చేయలేదు

- అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునే ధైర్యం ఏ దేశమూ చేయలేదు
- కానీ మేము చేశాం- యూఎస్? మరోసారి మాపై దాడి చేస్తే- ప్రతిదాడి చేయడానికి మేము వెనుకాడం
- ట్రంప్?నకు ఇరాన్ రాయబారి హెచ్చరిక
- చరిత్రలో ఏ దేశం కూడా అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదు.





ఇరాన్?-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన వేళ భారత్?లోని ఇరాన్? రాయబారి డాక్టర్ ఇరాజ్? ఎలాహి అమెరికాను సుతిమెత్తగా హెచ్చరించారు. ఖతార్?, ఇరాక్?లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ తీవ్రస్థాయిలో దాడులు చేసిందని చెప్పారు.

## ఇజ్రాయెల్ కు సీరియస్

# వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

- ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం
- కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు దేశాలూ ఉల్లంఘించాయని వెల్లడి
- వెంటనే పైలట్లను వెనక్కి పిలవాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ హెచ్చరిక
- ఇజ్రాయెల్ చర్యపై తాను సంతోషంగా లేనన్న అమెరికా అధ్యక్షుడు
- టెల్ అవీవ్ శాంతించాలని, అదే తాను కోరుకుంటున్నానని స్పష్టం




ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, ఇరు దేశాలు పరస్పర దాడులకు పాల్పడటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్‌తో పాటు ఇజ్రాయెల్ కూడా ఉల్లంఘించిందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి, తక్షణమే తమ పైలట్లను వెనక్కి పిలవాలని, బాంబు దాడులు నిలిపివేయాలని ఆయన గట్టిగా హెచ్చరించారు. ది హేగ్‌లో జరిగే నాటో సదస్సుకు బయలుదేరే ముందు

## మొదటి పేజి తరువాయి

### బడిపిల్లలను ధర్నాకు తీసుకెళ్లిన వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే

వ్యక్తం చేశారు. ఈ ఘటనపై శ్యామ్ అనే వ్యక్తి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పెట్టిన ట్వీట్‌కు మంత్రి లోకేశ్ స్పందించారు. రాష్ట్రంలో సోమవారం జరిగిన వైఎస్సార్సీపీ యువత పోరుకు పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పెదపెంకి ఎంపీపీ స్కూల్ విద్యార్థులను బలవంతంగా ధర్నాకు తీసుకెళ్లారు. స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న విద్యార్థులతో కలెక్టరేట్ వద్ద నిరసన చేయించారు. ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు: కార్యక్రమం అనంతరం విద్యార్థులు తిరిగి వస్తుండగా ప్రమాదంలో గాయపడి ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉందని శ్యామ్ తెలిపారు. పిల్లలను ధర్నాకు తీసుకెళ్తుంటే అనుమతించిన ఎంఈవో, హెచ్?ఎంలపై చర్యలు తీసుకోవాలని లోకేశ్‌ను ట్యాగ్ చేస్తూ శ్యామ్ ట్వీట్ చేశారు. ఈ విషయాన్ని శ్యామ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఘటన చాలా దారుణం, నేరం అని స్పందించిన మంత్రి లోకేశ్ అత్యవసరంగా విచారించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీల స్వప్రయోజనాల కోసం పాఠశాలల జోలికి పోవద్దని మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు.

### ఇరాన్‌కు మా పూర్తి మద్దతు, అణుకేంద్రాలపై దాడులను ఖండిస్తున్నాం: రష్యా

ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత పటిష్టం చేసుకుంటామని ప్రకటించింది. వ్యూహాత్మక భాగస్వామి అయిన ఇరాన్‌కు రష్యా నుంచి ఆశించిన స్థాయిలో మద్దతు లభించడం లేదంటూ వస్తున్న విమర్శలపై క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తాజాగా స్పందించారు. "రష్యా-ఇరాన్ మధ్య ఉన్న బలమైన బంధాన్ని దెబ్బతీయడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు" అని పెస్కోవ్ ఆరోపించారు. సోమవారం నాడు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారని, ఈ సమావేశంలో క్రెమ్లిన్ పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమైనదని అరాఘ్చి ప్రశంసించారని పెస్కోవ్ గుర్తుచేశారు. ఇదే అంశంపై గతంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు కూడా ప్రశ్నలు ఎదురయ్యాయి. ఇరాన్‌కు చిరకాల మిత్రదేశమైనప్పటికీ, సంక్లిష్ట సమయాల్లో రష్యా ఆశించినంతగా సాయం చేయడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీనిపై పుతిన్ స్పందిస్తూ, ప్రస్తుత ఉద్రిక్తతల నడుమ తాము ఎందుకు తటస్థ వైఖరిని అవలంబిస్తున్నారో వివరించారు. "గతంలోని సోవియట్ యూనియన్, ఇప్పటి రష్యన్ ఫెడరేషన్‌కు చెందిన సుమారు 20 లక్షల మంది ప్రజలు ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు. మా దృష్టిలో ఇప్పుడు ఇజ్రాయెల్ దాదాపుగా రష్యన్ భాష మాట్లాడే దేశంగా మారింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల్లో మేం తటస్థంగా వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాం" అని పుతిన్ వెల్లడించారు. మిత్ర దేశాల పట్ల రష్యా నిజాయతీని కొందరు అనుమానిస్తున్నారని, అలాంటి వారంతా కేవలం రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేస్తోందనడానికి ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని పుతిన్ తేల్చిచెప్పారు. ఈ విషయాన్ని తాము ఇజ్రాయెల్‌కు కూడా స్పష్టం చేశామని ఆయన వివరించారు. ఇరాన్ చేపడుతున్న శాంతియుత అణు కార్యక్రమానికి మద్దతు ఇవ్వడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని పుతిన్ పునరుద్ఘాటించారు.

### ఆ విమానం బ్లాక్ బాక్స్ ను విదేశాలకు పంపలేదు

అమరావతి : అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపారంటూ వస్తున్న వార్తలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఖండించారు. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉందని, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దానిని పరిశీలిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఫిక్కీ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్ సమ్మిట్ 2025' (హెలికాప్టర్లు, చిన్న విమానాల సదస్సు 2025) సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపారనేవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఏఏఐబీ విచారిస్తోంది," అని ఆయన స్పష్టం చేశారు. జూన్ 12న లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సమీపంలోని ఒక హాస్టల్ కాంప్లెక్స్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘోర దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక ప్రయాణికుడు మాత్రమే అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద స్థలం నుంచి జూన్ 13న బ్లాక్ బాక్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ నుంచి సమాచారాన్ని వెలికితీయడానికి ఎంత సమయం పడుతుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఇది సాంకేతిక అంశమని, ఏఏఐబీ సరైన పద్ధతులను అనుసరించి విచారణ జరుపుతోందని తెలిపారు. "ఏఏఐబీని దర్యాప్తు చేయనివ్వండి, పూర్తి ప్రక్రియను అనుసరించనివ్వండి" అని ఆయన సూచించారు. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే, ప్రమాద కారణాలను దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ప్రమాదానికి ముందు క్షణాల్లో ఏం జరిగిందో తెలుసుకోవడానికి బ్లాక్ బాక్స్ డీకోడింగ్ చాలా కీలకమని మంత్రి గతంలోనే పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఏఐబీ నిపుణులు బ్లాక్ బాక్స్‌లోని డేటాను విశ్లేషించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

### ఇజ్రాయెల్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ట్రంప్

మీడియాతో మాట్లాడిన సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత కూడా ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు మళ్లీ దాడులు చేసుకున్నాయనే విషయాన్ని ఆయన ధృవీకరించారు. "ఇరాన్‌తో పాటు ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణను ఉల్లంఘించింది. ఇజ్రాయెల్ చర్య పట్ల నేను సంతోషంగా లేను. టెల్ అవీవ్ శాంతించాలి. అదే నేను కోరుకుంటున్నా" అని ట్రంప్ స్పష్టం చేశారు. "ఇజ్రాయెల్.. ఆ బాంబులను వేయొద్దు. అలా చేస్తే అది తీవ్ర ఉల్లంఘనే అవుతుంది. మీ పైలట్లను తక్షణమే వెనక్కి రప్పించండి" అని డొనాల్డ్ ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ఇరాన్‌పై దాడుల విషయంలో గతంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచిన ట్రంప్, గత రెండు వారాల వ్యవధిలో మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు ఇలా బహిరంగంగా, సూటిగా హెచ్చరికలు జారీ చేయడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

### జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడొద్దు.. సీఎం ఆదేశం

అదే ప్రక్రియ ఉంటుందని స్పష్టం చేశారు. పదవులు వచ్చిన వాళ్ళు రాష్ట్రమంతా తిరిగి పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఇక.. పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతోందని స్పష్టం చేశారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతోందని వారు చెప్పుకొచ్చారు.

#### గొర్రెలతో నిరసనపై సీఎం సీరియస్

మరోవైపు నిన్న గాంధీ భవన్‌లో గొర్రెలతో నిరసన చేయడంపై సీఎం చాలా సీరియస్ అయ్యారు. గాంధీ భవన్‌లో ఇలాంటివి ఎంటర్ టైన్ చేయొద్దని ఆదేశించారు. నిరసనకు ఓ పరిమితి ఉంటుందన్నారు. కాంగ్రెస్ అందరి అభిప్రాయం తీసుకుంటుందని.. అందరినీ గౌరవిస్తుందన్నారు. ఇది పార్టీ ఆఫీసా ఇంకా ఏమైనానా అని గాంధీభవన్ ఆఫీస్ బేరర్స్‌ను ప్రశ్నించారు. ఇష్టా రీతిలో నిరసనలు చేస్తుంటే ఏం చేస్తున్నారు అని సీఎం ప్రశ్నించారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని సీఎం హెచ్చరించారు.

#### ఇంచార్జ్ మంత్రులపై అసంతృప్తి

అలాగే ఇంచార్జ్ మంత్రుల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే భాధ్యత ఇంచార్జ్ మంత్రులకు అప్పగించినా చేయడం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం గెలిచేలా ఇంచార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రుల దగ్గర ఫండ్స్ పెట్టామని, వాటిని సరిగ్గా ఉపయోగించడం లేదని పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

### మహారాష్ట్ర ఎన్నికలు చట్టప్రకారమే జరిగాయ్? - డౌట్ ఉంటే వచ్చి కలవండి- క్లారిటీ ఇస్తాం



మహారాష్ట్ర అసెంబ్లీ ఎలక్షన్లు? చట్ట ప్రకారమే జరిగాయని పేర్కొంది. అయినా ఇంకా ఏమైనా అనుమానాలు ఉంటే, తమకు లేఖ రాస్తే వివరణ ఇస్తామనీ లేదా వ్యక్తిగతంగా రాహుల్ వచ్చి కలిస్తే అన్ని అంశాలపై చర్చించాలని కమిషన్ భావిస్తోందని ఈసీ వివరించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకల జరిగాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ ఆరోపించారు. ఓ ప్రముఖ దినపత్రికకు రాసిన ఆర్టికల్?లో 2024 మహారాష్ట్ర ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందనీ, రాబోయే బిహార్ ఎన్నికల్లోనూ అదే జరగబోతోందని రాహుల్? బీజేపీ, ఈసీలపై రాహుల్ విమర్శలు చేశారు. దీంతో ఆయన? రాసిన కథనంపై ఈసీ స్పందించింది. జూన్? 12 ఈ-మెయిల్ ద్వారా రాహుల్ గాంధీకి లేఖ రాసింది. అందులో మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో బూత్?లెవల్? ఏజెంట్లతో సహా వేలమంది పాల్గొన్నారని ఈసీ వెల్లడించింది. మహారాష్ట్ర ఎన్నికల కోసం 1,00,186 మంది బూత్?లెవల్? అధికారులు, 288 మంది ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్? అధికారులు, 139 మంది పరిశీలకులు, 41 మంది పోలీసు సిబ్బంది, 288 మంది రిటర్నింగ్? అధికారులను కమిషన్? నియమించిందని తెలిపింది. 1,08,026 మంది బూత్ లెవల్ ఏజెంట్లను కేంద్ర, రాష్ట్ర రాజకీయ పార్టీలు నియమించాయని వివరించింది. వీరిలో 28,421 మంది కాంగ్రెస్ ఏజెంట్లు ఉన్నారని తెలిపింది. ఒక వేళ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని అనిపిస్తే, ఎలక్షన్ జరిగిన 45 రోజుల్లోగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయవచ్చుకదా అని ఈసీ పేర్కొంది. గత సంవత్సరపు ఎన్నికల్లో ఫడ్నవీస్ ప్రభుత్వం 38,000 ఓట్లతో గెలిచిందని, కేవలం ఐదు నెలల్లోనే ఓటర్ల జాబితా ఎనిమిది శాతం పెరిగిందన్నారు. అందులో నాగ్‌పూర్ సౌత్ వెస్ట్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఓటు వేసినట్లుగా బూత్ లెవల్ అధికారులు తెలిపారని రాహుల్? గాంధీ అన్నారు. అందుకే సీసీ ఫుటేజీలను విడుదల చేయాలని ఆయన డిమాండ్? చేశారు. అయితే సీసీ ఫుటేజ్ విడుదల చేయలేమని ఈసీ తేల్చిచెప్పింది.

## ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ..

### మొదటి పేజి తరువాయి

తెలంగాణలో అనుమతి లేని ప్రాజెక్టులు..

తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్టులను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్టులను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్టులు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి అవసరమైతే కేంద్ర ప్రభుత్వ జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు.

#### రెవెన్యూ సమస్యల పరిష్కారం...

రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్నక్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని



సీఎం చంద్రబాబు ఆదేశించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే కొంటున్నామని స్పష్టం చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు కేటాయించామని అన్నారు. పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

#### మంత్రులకు కీలక సూచనలు..

ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమ శాతం ఎక్కువ ఉందనే కారణంతో పొగాకుకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతును ప్రోత్సహించాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్లుగా వాణిజ్య పంటలు వేసేలా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకును ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వాణిజ్య పంటలని కొనుగోలు చేసింది కూడా ఏపీనేనని గుర్తుచేశారు. ప్రజలకు ఈ విషయం మాత్రం ఎందుకు చెప్పుకోలేక పోతున్నామని నేతలను అడిగారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఏపీలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ సక్సెస్‌పై నేతలను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఈ తరహా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

#### ఏడాది పాలనను వివరించాలి..

సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వానికి సంబంధించి... 2019కు ముందు ఆరేళ్ల అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్టపరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ నెలాఖరులోపు ఈ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని నిర్దేశించారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు రాజధానిలో లా యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి సంబంధిత భూమి వాళ్లకు లీజ్‌కు ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. బిల్డింగ్ రూల్స్‌ను మరింత సరళతరం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. గుజరాత్‌లో మాదిరిగా బిల్డింగ్ రూల్స్‌ను సరళతరం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాజధాని అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకి వెంటనే ప్లాన్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

## పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదు..

### మొదటి పేజి తరువాయి

#### పని చేయకపోతే డిమోషన్..

అలాగే.. మంత్రి పదవుల కోసం కొంతమంది కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని హెచ్చరించారు. పదవులు వచ్చినవారు తెలంగాణ రాష్ట్రమంతా తిరగాలని ఆదేశించారు. పదవులు అడగటం తప్పు లేదు.. కానీ నిరసన హుందాగా ఉండాలని సూచించారు. పీసీసీ కార్యవర్గంలో ఉన్న వారిని రెండుగా చేసి జాబితా సిద్ధం చేయాలని.. ముందు అందరికీ పని అప్పగించాలని ఆదేశించారు. పని చేసిన వాళ్లది ఒక జాబితా, పనిచేయని వాళ్లది మరో జాబితా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. ఇవాళ(మంగళవారం) గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పని చేయకపోతే డిమోషన్.. పని చేస్తే ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. పని చేయకపోతే పక్కన పెట్టడంలో మొహమాటం అవసరం లేదని తేల్చిచెప్పారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

#### పదేళ్లు అధికారం మనదే...

గతంలో తాను టీపీసీసీ చీఫ్ అయిన తర్వాత ఫ్రంటల్ ఆర్గనైజేషన్ చైర్మన్ బాధ్యతలు తీసుకోమంటే కొందరు నేతలు తీసుకోలేదని గుర్తుచేశారు. తాము సీనియర్లం, ఆ చిన్న బాధ్యత తీసుకోమని తనకు ఆ నేతలు చెప్పారని అన్నారు. ఆ రోజు బాధ్యత తీసుకున్ననాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేషన్ పదవులు ఇచ్చామని స్పష్టం చేశారు. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం అయితే పదవులు వాటంతట అవే వస్తాయని ఉద్ఘాటించారు. ఇంకో నాలుగు సంవత్సరాలు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. త్వరలోనే మహిళా రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 2029 ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. పార్టీలో పనిచేయని వారిని పదవుల నుంచి తొలగించాలని ఆదేశించారు.

తెలంగాణలో కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి రావాలంటే.. పార్టీ నేతల పనితీరుపైనే ఆధారపడి ఉందని తేల్చిచెప్పారు. పదేళ్లు అధికారం మనదేనని స్పష్టం చేశారు. పార్టీ పదవిని చిన్నచూపు చూస్తే వారికే నష్టమని హెచ్చరించారు. పార్టీ, ప్రభుత్వం జోడెద్దుల్లాలాగా పనిచేయాలని సూచించారు. 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్ అని అభివర్ణించారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లగలుగుతామని ఉద్ఘాటించారు. పార్టీ నిర్మాణంపైన టీపీసీసీ దృష్టి సారించాలని అన్నారు. పార్టీ నాయకులంతా ఐక్యంగా పని చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

#### నేతలు కలిసి పని చేయాలి..

మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా నేతలు అందరూ కలిసి పని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పార్టీ కమిటీల్లో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవెల్లో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పని చేస్తేనే పదవులు వస్తాయని చెప్పారు. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి పదవులు ఇచ్చామని ఉద్ఘాటించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. మార్కెట్ కమిటీలు, టెంపుల్ కమిటీల వంటి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసుకోవాలని ఆదేశించారు. పార్టీ నాయకులు క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారు. మన ప్రభుత్వ%శీ% చాలా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఉద్ఘాటించారు. అనేక సామాజిక అంశాలను కూడా ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో చాలా సవాళ్లు ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, జమిలి ఎన్నికలు లాంటి అంశాలు మన ముందుకు రాబోతున్నాయని వెల్లడించారు. తాను గ్రామాల్లోకి




వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

#### ఇది గోల్డెన్ పీరియడ్:మల్లు భట్టి విక్రమార్క

కాంగ్రెస్ పార్టీ నిర్మాణం గురించి బూత్ స్థాయి నుంచి బలోపేతంపై చర్చించామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏడాదిన్నర కాలంగా నడుస్తోన్న ప్రభుత్వాన్ని గోల్డెన్ పీరియడ్‌గా భట్టి విక్రమార్క అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని గోల్డెన్ పీరియడ్‌గా జనంలోకి తీసుకెళ్లాలని పీఏసీలో నిర్ణయించామని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, సన్నబియ్యం, రైతులకు బోనస్ వంటి వాటిపై ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కింద ప్రతి నియోజకవర్గంలో 4500 ఇండ్లు ఇస్తున్నామని ప్రకటించారు. 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం అందజేస్తున్నామని వెల్లడించారు. ఏడాదిన్నరలో రూ.95,351 కోట్లు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## అమెరికా సైనిక స్థావరాలపై దాడి చేసే ధైర్యం ఏ దేశం చేయలేదు

### మొదటి పేజి తరువాయి

ఇలా ప్రపంచంలోని ఏ దేశమూ యూఎస్? సైనిక స్థావరాలపై దాడి చేసే ధైర్యం చేయలేదని, కానీ తాము చేశామని పేర్కొన్నారు. అమెరికా ఇంకోసారి ఇరాన్?పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే, దానిపై ప్రతిదాడి చేయడానికి ఏమాత్రం వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఓ ప్రముఖ మీడియాతో మాట్లాడిన ఇరాన్ రాయబారి ఎలాహి, ఇరాన్?-ఇజ్రాయెల్? ఘర్షణల్లో అమెరికా ప్రవేశం తాము ముందు ఊహించిందేనని అన్నారు. దానికి అనుగుణంగానే ఇరాన్ సంసిద్ధమైందని పేర్కొన్నారు. 'చరిత్రలో ఏ దేశం కూడా అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదు. కానీ ఇరాన్ చేసింది. మీరు దానిని ఒక ప్రతీకాత్మక ప్రతిస్పందనగా భావించవచ్చు. ఒక వేళ అమెరికా చట్టవిరుద్ధంగా ఇరాన్?పై మళ్లీ దాడి చేయాలని అనుకుంటే, అందుకు తగిన ప్రతిస్పందన మా నుంచి తప్పక ఉంటుంది."

డాక్టర్? ఇరాజ్? ఎలాహి, భారత్?లోని ఇరాన్ రాయబారి

ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడి

అమెరికా శనివారం నాడు ఇరాన్?లోని మూడు ప్రధానమైన అణుస్థావరాలపై బంకర్?-బస్టర్ బాంబులతో దాడి చేసింది. దీనితో ఖతార్?, ఇరాక్?లోని అమెరికా వైమానిక స్థావరాలపై ఇరాన్ క్షిపణులతో దాడి చేసింది. అయితే చాలా క్షిపణులను అమెరికన్ దళాలు సమర్థవంతంగా అడ్డుకున్నాయి. ఇది జరిగిన కొన్ని గంటల తరువాత, ఇజ్రాయెల్?-ఇరాన్?లు కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయని, దీనితో 12 రోజుల యుద్ధం నిలిచిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీనిని అటు ఇజ్రాయెల్?, ఇటు ఇరాన్? కూడా ధ్రువీకరించాయి.

నెతన్యాహును నమ్మలేం!

ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహును నమ్మలేమని ఎలాహి అన్నారు. అందుకే ఇజ్రాయెల్ మళ్లీ కవ్వింపు చర్యలకు పాల్పడితే, దానికి తగిన రీతిలో బుద్ధి చెప్పడానికి ఇరాన్ సంసిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. "బెంజిమన్ నెతన్యాహు నమ్మదగినవాడు కాదు. అతను ఇరాన్?పై సైనిక దాడిని ప్రారంభించాడు. దేశంలోని నివాస ప్రాంతాలను, అంబులెన్స్?లను, ఆసుపత్రులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయించాడు. అతను అంతర్జాతీయ చట్టాలను, మానవీయ చట్టాలను ఏమాత్రం పట్టించుకోలేదు. కనుక ఇకపై ఇజ్రాయెల్? తీసుకునే ఏ చర్యకైనా తగిన విధంగా ప్రతిస్పందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము."

- డాక్టర్? ఇరాజ్? ఎలాహి, భారత్?లోని ఇరాన్ రాయబారి

అణ్వాయుధాలు తయారు చేస్తోందంటూ

ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోవడానికి ప్రయత్నిస్తోందని, ఇది మధ్యప్రాచ్యానికి పెద్ద ముప్పుగా పరిణమిస్తుందని ఆరోపిస్తూ, జూన్? 13న ఇజ్రాయెల్? దాడులు ప్రారంభించింది. ఈ దాడిని పలు దేశాలు ఖండించినప్పటకీ తన చర్యలను ఇజ్రాయెల్ సమర్థించుకుంది.

మా దగ్గర అణ్వాయుధాలు లేవు!

'టెహ్రాన్? అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్?పీటీ)పై సంతకం చేసింది. కనుక ఇరాన్ వద్ద ఎలాంటి అణ్వాయుధాలు లేవు' అని ఇరాన్ రాయబారి ఎలాహి నొక్కి చెప్పారు. "ఇరాన్? 'ఎన్?పీటీ'పై సంతకం చేసింది. ఇరాన్ వద్ద ఎలాంటి అణ్వాయుధాలు లేవు. కానీ ఇరాన్ యురేనియంను శుద్ధి చేస్తోందంటూ, ఇజ్రాయెల్? చట్టవిరుద్ధంగా మాపై దాడులు చేసింది. ఇది హాస్యాస్పదం. ఇజ్రాయెల్ మధ్యప్రాచ్యంలో అస్థిరతను సృష్టిస్తోంది"

- డాక్టర్? ఇరాజ్? ఎలాహి, భారత్?లోని ఇరాన్ రాయబారి

ఐరన్ డోమ్ విఫలమైంది!

ఐరోన్ డోమ్ సహా ఇజ్రాయెల్? వద్దనున్న ఇతర వైమానిక రక్షణ వ్యవస్థలేవీ ఇరాన్? క్షిపణులను అడ్డుకోలేకపోయాయని ఎలాహి పేర్కొన్నారు. అందుకే తమ క్షిపణులు ఇజ్రాయెల్? భూభాగంలోని లక్ష్యాలను ఛేదించగలిగాయని ఆయన చెప్పారు. ఇరాన్ యుద్ధాన్ని మరింత పొడిగించాలని కోరుకోవడం లేదు. కానీ బాహ్య శక్తులు జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు అని ఇలాహీ స్పష్టం చేశారు.

ట్రంప్? 'నమ్మలేని' నటుడు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? ఒక 'నమ్మలేని నటుడు' అని ఎలాహి వ్యాఖ్యానించారు. మధ్యప్రాచ్యంలోని ఉద్రిక్తతలకు అమెరికా సహా పాశ్చాత్య దేశాలే కారణమని ఆయన ఆరోపించారు. "అమెరికా సహా ఇతర పాశ్చాత్య దేశాల మద్దతు లేకుండా ఇజ్రాయెల్ స్వయంగా ఏమీ చేయలేదు. ఇరాన్?లోని ప్రస్తుత పాలకులను తొలగించాలనే అమెరికా దీర్ఘకాల ఆకాంక్ష ఇక 'ఒక కల'గానే మిగిలిపోతుంది" ?అని ఎలాహి పేర్కొన్నారు. నెతన్యాహు, ట్రంప్?ల మధ్య సంబంధం చాలా సంక్లిష్టమైనది అని ఎలాహి అన్నారు. 'ట్రంప్? ఒక ఊహించలేని వ్యక్తి. ట్రంప్ తాను ఏదైనా చేయగలనని చూపించడానికి ప్రయత్నించాడు. గాజాలో శాంతిని తిరిగి తీసుకువస్తానని ట్రంప్ గతంలో చెప్పారు. కానీ ఇప్పటికీ గాజాలో మారణహోమం కొనసాగుతోంది. నెతన్యాహు అనేక యుద్ధ నేరాలకు పాల్పడ్డారు. ఇజ్రాయెల్, గాజా మధ్య యుద్ధం ఆగిపోతే, అతని నేరాలపై విచారణ జరుగుతుంది' అని ఎలాహి పేర్కొన్నారు.

## శ్రీశైలంలో బుల్లెట్లు లభ్యం - ఆలయ భద్రతపై ఆందోళన

### మొదటి పేజి తరువాయి

పార్క్ చేసి ఆలయ ప్రాంగణంలోకి నడచి వెళ్తుంటారు. అంతటి కీలకమైన ప్రదేశం సమీపంలో బాణసంచాతో పాటుగా బుల్లెట్?లు లభించడం గమనార్హం. ఇక్కడే ఎర్రటి వస్త్రం ఉండటంతో పోలీసులు మావోయిస్టుల కార్యకలాపాలపైనా దర్యాప్తు చేస్తున్నారు. రాష్ట్రంలో తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం గుర్తింపు పొందినప్పటికీ, భద్రత చర్యలు మాత్రం అధ్వానంగా మారాయి. శ్రీశైలానికి వెళ్లేందుకు రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయి. కర్నూలు - నంద్యాల వైపు నుంచి వచ్చేవారికి ఒక మార్గం, తెలంగాణ నుంచి వచ్చేవారికి మరొక మార్గం మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అటవీ ప్రాంతాల చుట్టూ ఉన్నందున, రెండు మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, సంఘ వ్యతిరేక శక్తులు పుణ్యక్షేత్రం పరిధిలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. కానీ ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. అటవీ శాఖ చెక్‌పోస్టులు ఉన్నా వారి దృష్టి మారణాయుధాలపై ఉండడం లేదు. పలు కోణాల్లో దర్యాప్తు: శ్రీశైలం, సున్నిపెంట ప్రాంతాలు నల్లమల అటవీ పరిధిలో ఉన్నందున, అక్కడ మాజీ మావోయిస్టుల హవా నడుస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఆదిలాబాద్ పోలీసులు కొన్ని నెలల క్రితం సున్నిపెంటకు చెందిన వైఎస్సాఆర్సీపీ నాయకుడు వట్టి వెంకట రెడ్డిని, మరో ఇద్దరి వద్ద మారణాయుధాలు కలిగి ఉండడంతో పాటు ఒక వ్యక్తిని చంపడానికి కుట్ర పన్నారన్న ఆరోపణలపై అరెస్టు చేశారు. అతడు మాజీ మావోయిస్టు కావడంతో పోలీసులు అప్రమత్తమై నల్లమల ప్రాంతంపై దృష్టి సారించారు. మావోయిస్టులు మళ్లీ బలోపేతం కావడానికి ప్రయత్నిస్తున్నారా? అన్న కోణంపై పోలీసులు విచారించారు. తాజాగా సోమవారం శ్రీశైలంలో బాంబులతో పాటు, బుల్లెట్లు ఓ ఎర్రని వస్త్రం కనిపించడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

#### తనిఖీలు శూన్యమే:

శ్రీశైలానికి వచ్చే వారిని తనిఖీ చేయకపోవడంతో పాటు కనీసం ప్రధాన ఆలయంలోకి వెళ్లేవారిని కూడా తనిఖీ చేసే వ్యవస్థ కనిపించడం లేదు. సర్వ దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శ్రీఘ్ర దర్శనం వంటి తదితర సేవలకు టికెట్లు తీసుకునే వారికి మాత్రమే ప్రత్యేక క్యూ లైన్లు ఉన్నాయి. భక్తుల టిక్కెట్లను పరిశీలిస్తున్నాగానీ వారిని పూర్తిస్థాయిలో తనిఖీ చేయడం లేదు. ఆలయానికి వెళ్లే క్యూ లైన్ల మార్గాల్లో అక్కడక్కడా డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఉన్నప్పటికీ, వాటిలో చాలా వరకు పని చేయడం లేదు. పలువురు మొబైల్? ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను యథేచ్ఛగా తీసుకువెళుతున్నా పట్టించుకోవడం లేదు. ఆలయం లోపల సెల్ ఫోన్లు పని చేయకుండా నిరోధించడానికి జామర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ దానిని ఇంకా అమలు కాలేదు. పోలీసు అధికారులు హెచ్చరించినా: శ్రీశైలం ఆలయ భద్రతను పటిష్ఠంగా ఉండేలా పోలీసు, నిఘా, ఆక్టోపస్ విభాగం ఉన్నతాధికారులు పలు కీలక సిఫార్సులు చేశారు. భద్రత పరంగా చాలా లోపాలు ఉన్నాయని, వాటిని సరిచేసుకోవాలని చెప్పినా అస్సలు పట్టించుకోవడం లేదు.

# సంపాదకీయం

## నిరంకుశత్వం రాజ్యమేలిన వేళ..


యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని (ఎమర్జెన్సీని) విధించారు. ఆమె తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళనలు రేకెత్తించింది. భారతదేశం వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైంది. రాజకీయ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరి జీవితాలలో అది చేదు సమయం. ప్రతిపక్ష నాయకులను అణచివేయడమే లక్ష్యంగా ఇందిరాగాంధీ యంత్రాంగం పనిచేసింది. వందలాది ప్రతిపక్ష నేతలను, వేల మంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్రతకు కూడా కళ్లెం వేయడానికి ప్రయత్నించింది. చెప్పినట్లు నడచుకునే న్యాయమూర్తులను, సీనియారిటీని కాదని ఎంచుకుంది. ఇవన్నీ మునుపెన్నడూ లేని నిరంకుశ చర్యలు. ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమించే ఒక ప్రమాదకర ధోరణికి ఇందిరాగాంధీ మార్గం వేశారు. యాభై సంవత్సరాల క్రితం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించిన అత్యయిక స్థితి నేటి తరానికి చరిత్రలో ఒక చిన్న అంశం మాత్రమే అనిపించవచ్చు. అయితే, యువతకు ఆ నాటి చీకటి అధ్యాయం గురించి, దాని పర్యవసానాల గురించి తప్పకుండా తెలియజేయాలి. అధికారాన్ని ఏ విధంగానైనా అట్టిపెట్టుకోవడానికి కంకణం కట్టుకున్న ఒక స్వార్థపూరిత నాయకురాలి నిరంకుశ మనస్తత్వం వల్ల భారత ప్రజాస్వామ్యపు మౌలిక స్వభావానికి తూట్లు పడే పరిస్థితి ఎదురయిందన్న సంగతి యువతరానికి తెలియాలి. ముందుగా, ఏ కారణాల వల్ల భారత రాష్ట్రపతి జాతీయ అత్యయికస్థితిని ప్రకటించవచ్చో తెలుసుకుందాం. రాజ్యాంగంలోని 352 అధికరణం ప్రకారం, దేశ భద్రతకు లేదా దేశంలోని ఏదైనా ప్రాంతం భద్రతకు యుద్ధం, దండయాత్రలు, సాయుధ తిరుగుబాటు వల్ల ముప్పు వాటిల్లినప్పుడు భారత రాష్ట్రపతి జాతీయ అత్యయికస్థితిని ప్రకటించవచ్చు. 1975లో శ్రీమతి గాంధీ అత్యయిక స్థితి విధించినప్పుడు అటువంటి ప్రమాదకరమైన పరిణామాలు ఏవీ లేవు. ఆ కాలంలో పాలక కాంగ్రెస్ నేతల అవినీతి, అక్రమాలపై ప్రజల్లో ఆగ్రహం ఉంది. అదే సమయంలో గుజరాత్‌లోని నవ్ నిర్మాణ్ విద్యార్థి ఉద్యమం, బిహార్ ఛాత్ర సంఘర్ష్ సమితి చేపట్టిన విద్యార్థి ఉద్యమం (జేపీగా సుపరిచితులైన గాంధేయ సోషలిస్ట్ జయప్రకాశ్ నారాయణ్ ఈ ఉద్యమానికి మద్దతు ఇచ్చారు) ప్రజల్లోకి బాగా వెళ్లాయి. ముఖ్యంగా యువతలో కాంగ్రెస్ పట్ల ఆగ్రహాన్ని మరింత పెంచాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించింది. దానికి నాయకత్వం వహిస్తున్న జేపీ, ఏప్రిల్ 1974లో పట్నాలో "సంపూర్ణ విప్లవం%-%అన్ని రంగాల్లో సమగ్ర మార్పుల" కోసం పిలుపునిచ్చారు. దీంతో ఉద్యమం మరింత ఊపందుకుంది. విద్యార్థులు, రైతులు, కార్మిక సంఘాలు భారత సమాజంలో మార్పును తీసుకురావాలని, అది అహింసాయుతంగా ఉండాలని జేపీ పిలుపునిచ్చారు. రోజురోజుకూ ఆయనకు ప్రజాదరణ పెరగడం ప్రారంభమైంది. ఈ నిరసనలు ఉధృతమవుతున్న సమయంలోనే, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జగన్‌మోహన్‌లాల్ సిన్హా ఒక తీర్పును వెలువరించారు. ఎన్నికల్లో అవకతవకల కారణంగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ లోక్‌సభ ఎన్నిక చెల్లదని స్పష్టం చేశారు. దీంతో ఆమె లోకసభ సభ్యత్వం రద్దయింది. అంతేకాకుండా, మరో ఆరేళ్ళ పాటు ఆమె ఎన్నికల్లో పోటీ చేయకుండా ఈ తీర్పు నిషేధించింది. హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ఇందిరాగాంధీ సుప్రీంకోర్టుకు వెళ్లారు. అక్కడ జస్టిస్ వి.ఆర్. కృష్ణయ్యర్ 1975 జూన్ 25న హైకోర్టు తీర్పును సమర్థించారు. అయితే ఇందిరాగాంధీ చేసుకున్న అప్పీల్ పరిష్కారం అయ్యే వరకు ఆమె ప్రధానమంత్రిగా కొనసాగవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రధానమంత్రి పదవిని నిలబెట్టుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్న శ్రీమతి గాంధీ, 1975 జూన్ 25 రాత్రి భారత రాజ్యాంగంలోని అధికరణం 352(1) ప్రకారం 'అంతర్గత అలజడి' అని కారణం చూపుతూ, రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ జారీ చేసిన ప్రకటన ద్వారా అత్యయిక స్థితిని విధించారు. ఇది మునుపెన్నడూ దేశం కనీవినీ ఎరుగని చర్య. ప్రభుత్వం ప్రాథమిక పౌర హక్కులను, అంటే వాక్ స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం, హెబియస్ కార్పస్ వంటి వాటిని నిలిపివేసింది. ప్రభుత్వాన్ని విమర్శించే మీడియా సంస్థలను బలవంతంగా మూసివేశారు. వార్తాపత్రిక కార్యాలయాలకు విద్యుత్ సరఫరాను ఆకస్మికంగా నిలిపివేశారు. ఈ విధంగా నిరసన హక్కులను హరించే చర్యల ద్వారా రాత్రికి రాత్రే అసమ్మతి గళాన్ని వినిపించకుండా చేశారు. జయప్రకాశ్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్‌కృష్ణ అద్వానీ, మొరార్జీ దేశాయ్, జార్జ్ ఫెర్నాండెజ్, జ్యోతిర్మయ్ బసు, చరణ్ సింగ్, జె.బి. కృపలానీ సహా మరెంతో మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు. నిర్బంధంలో ఉండగానే జేపీ ఆరోగ్యం క్షీణించి, మూత్ర పిండాలు పాడైపోయాయి. ఆయన జీవితాంతం డయాలసిస్ చేయించుకోవాల్సి వచ్చింది. చివరకు ఆ సమయంలో కూడా ఆయన్ను గృహనిర్బంధం చేశారు. ఇందిరాగాంధీ ఆ సమయంలో అధికారాన్ని విచక్షణారహితంగా ఉపయోగించి, 42వ సవరణ ద్వారా లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల పదవీకాలాన్ని ఐదు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాలకు

# ఎవరి కోసం ఈ యుద్ధం?



అకారణ యుద్ధాలతో నిండా మునిగి, ఆర్థికంగా పతనావస్థకు చేరుకున్న అమెరికా, మరోసారి పశ్చిమాసియా రణరంగంలో దూకి తన మూర?త్వాన్ని చాటుకుంది. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'నాకెందుకో నోబెల్ బహుమతి రావటం లేద'ని వగచి 48 గంటలు కాలేదు... తన యుద్ధోన్మాదాన్ని ప్రదర్శించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. ఇంటా బయటా 'వద్దుగాక వద్ద'ని మొత్తుకుంటున్నా, ఆంక్షలతో బక్కచిక్కిన ఇరాన్‌పై తన ప్రతాపాన్ని చూపారు. 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరిట శనివారం అర్ధరాత్రి దాటాక అమెరికా యుద్ధ విమానాలు ఇరాన్ కొండప్రాంతాల్లోని భూగర్భంలో వున్న ఫోర్డో, నతాంజ్, ఇసాఫన్ అణుస్థావరాలపై బంకర్ బస్టర్ బాంబులతో దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో అమెరికా చెబుతున్నట్టు ఆ స్థావరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయా లేదా అన్నది ఇంకా తెలియాల్సివుంది. కానీ ఫోర్డో కేంద్రంపై సోమవారం ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు మరోసారి దాడి చేశాయన్నది గమనిస్తే తీవ్ర నష్టం కలిగివుండొచ్చనిపిస్తోంది. ఇందుకు ప్రతిగా ఇరాన్ సైతం ఇజ్రాయెల్ నగరాలపై క్షిపణులతో విరుచుకుపడింది. ఎన్నడూలేని విధంగా హార్ముజ్ జలసంధిని మూసేయాలని ఇరాన్ కేబినెట్ నిర్ణయించటం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై పిడుగుపాటే. ఇరాన్‌పై అమెరికా పగ ఈనాటిది కాదు. 1979లో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం అనంతరం అమెరికా రాయబార కార్యాలయంపై దాడిచేసి 52 మంది దౌత్యవేత్తలనూ, పౌరులనూ 444 రోజుల పాటు బందీలుగా చేసిన వైనాన్ని ఆ దేశం మరిచిపోలేకపోతోంది. బందీలను విడిపించ టానికి అప్పటి అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ 'ఆపరేషన్ ఈగిల్ క్లా' సైతం విఫలమైంది. ఆ పరాభవంనుంచి కోలుకోలేక ఏదో సాకుతో ఆంక్షలు విధిస్తూనేవుంది. ఆ తర్వాత 1980లో అప్పటి ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను ఇరాన్‌పైకి ఉసిగొల్పింది. ఎనిమిదేళ్ల ఆ యుద్ధం రెండు దేశాలనూ దెబ్బతీయగా, అమెరికా ఆయుధ విక్రయంతో బాగుపడింది. అటుపై అడపా దడపా ఇజ్రాయెల్‌తో దాడులు చేయిస్తూనే ఉంది. కొత్త కొత్త ఆంక్షలతో ఇరాన్‌ను దెబ్బతీస్తూనే ఉంది. తీరికూర్చుని వేరే దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటం, వనరుల కైంకర్యానికి ప్రయత్నించటం అమెరికా విదేశాంగ విధానంలో భాగం. ఇరాన్‌లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన జాతీయవాది ప్రధాని మహమ్మద్ మొసాదిని 1953లో బ్రిటన్‌తో చేతులు కలిపి సైనికకుట్రతో కూల్చిన పాపం అమెరికాదే. అప్పట్లో బ్రిటన్ చేతుల్లోవున్న ఇరాన్ చమురు కంపెనీని జాతీయం చేయటంతో రెండు దేశాలూ ఈ దుస్సాహసానికి ఒడిగట్టాయి. అటుపై తమ కీలు బొమ్మ మహ మ్మద్ రెజా పెహ్లావీని అందలమెక్కించాయి. రెండు దశాబ్దాలు గడవకుండానే అతగాడు పదవీభ్ర ష్టుడయ్యాడు. ఇస్లామిక్ దేశాల్లో అమెరికా జోక్యంతో ఛాందసవాదుల ప్రాబల్యం పెరగటం 1953 నాటి ఇరాన్‌తో మొదలుపెట్టి ఇటీవలి బంగ్లాదేశ్ వరకూ కనబడుతూనే ఉంది. అఫ్గానిస్తాన్, ఇరాక్, లిబియా, లెబనాన్, సోమాలియా, సిరియా వగైరాలన్నీ ఇందుకుదాహరణ. అఫ్గాన్‌లో తాలిబన్‌లు మొదలుకొని సిరియాలో ఐఎస్ వరకూ అన్ని ఉగ్రవాద సంస్థల పుట్టుకకూ అమెరికాయే కారణం. డెమాక్రాట్లు మళ్లీ నెగ్గితే అమెరికాను సర్వనాశనం చేస్తారని, మూడో ప్రపంచయుద్ధానికి కారకు లవుతారని అధ్యక్ష ఎన్నికల్లో ప్రచారం చేసిన పెద్ద మనిషి ఇప్పుడు తానే ఆ పెను ముప్పు వైపు అడుగులేశారు. అమెరికన్ కాంగ్రెస్‌కు మాట మాత్రమైనా చెప్పలేదు. అంతర్జాతీయ చట్టాల్ని లేశమాత్రమైనా గౌరవించలేదు. వరకు ఏమవుతుందోనన్న చింత అసలే లేదు. యుద్ధాల్ని ప్రారంభించటం తేలిక. వాటి ముగింపు ఎవరి వల్లా కాదు. వ్యక్తుల ఇష్టానిష్టాలకు అది లోబడి ఉండదు. అసలే పశ్చిమాసియా వైరుధ్యాల పుట్ట. పరస్పరం కలహించుకునే దేశాలు అక్కడ డజనుకు పైగా ఉంటాయి. అలాంటిచోట 'తగుదునమ్మా...' అంటూ ట్రంప్ వేలెట్టి పెద్ద తప్పు చేశారు. కానీ దీనికి మూల్యం చెల్లించుకోవాల్సింది... అమెరికన్ పౌరులూ, ప్రపంచ ప్రజానీకం. మూడున్నర దశాబ్దాల ఏలుబడిలో అలీ ఖమేనీకి ఇది పరీక్షా సమయం. దాడులకు లొంగి ట్రంప్‌తో దౌత్యానికి సిద్ధపడతారా లేక ఇజ్రాయెల్ అంతు చూసేదాకా వదలరా అన్నది తేలటానికి సమయం పడుతుంది. కానీ శక్తిమంతమైన అమెరికాపై ప్రతీకార దాడులకు దిగి భారీ నష్టానికి సిద్ధ పడకపోవచ్చు. అకారణ దాడులపై రౌద్రంగా ప్రకటనలిస్తున్నా ఆచరణ రూపం దాల్చక పోవచ్చు. అటు అమెరికా సైతం ఇరాన్ అణ్వాయుధ ప్రయత్నాలపై యుద్ధమే తప్ప ఆ దేశంపై యుద్ధం తమ ఉద్దేశం కాదంటోంది. కానీ ఇజ్రాయెల్, అమెరికాల ఉమ్మడి దురాలోచన ఇరాన్‌లో నాయకత్వ మార్పు... అమెరికా ప్రాపకంతో నడిచే ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు వంటి ఆర్థిక సంస్థల ప్రమేయం లేకుండా సర్వస్వతంత్రంగా, నిటారుగా నిలబడగల్గిన ఇరాన్‌ను 'ప్రధాన స్రవంతి'కి మళ్లించటం. ఆ రెండూ మాత్రం నెరవేరే అవకాశం లేనే లేదు. ఇరాన్‌లో పెట్టుబడులు లేవు గనుక అమెరికా ఎంతకైనా తెగిస్తుంది. కానీ మనకు ఆ దేశంతో ఆర్థికబంధం ఉంది. పాకిస్తాన్ ప్రమేయం లేకుండా మధ్య ఆసియా దేశాలతో, అఫ్గాన్‌తో నేరుగా, చౌకగా వాణిజ్యాన్ని నెరపగలిగే చాబహార్ పోర్టు ఇరాన్‌లో నిర్మించింది మనమే. కానీ ఆంక్షల కారణంగా అది అరకొరగా ఉంది. ఇరాన్ చౌకగా ఇచ్చే చమురును కూడా ఆ ఆంక్షల పర్యవసానంగానే కాలదన్నుకున్నాం. ఈ యుద్ధం ఉగ్రరూపం దాలిస్తే ఆర్థికంగా మరింత నష్టపోతాం. చైనా, రష్యాల పరిస్థితి కూడా ఇదే. అటు నాటో కూటమి సైతం అయోమయంలో పడింది. అందుకే ఈ మతిమాలిన యుద్ధం చాలించమని ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ప్రపంచ దేశాలన్నిటిపైనా ఉంది.

# పేరుకు చెడ్డపేరు?



వేసుకుంటే పాత ప్రశ్నే. పేరులో ఏమున్నది? గులాబీకి ఆ పేరు లేకపోయినా అది గులాబీ అయ్యేది కాదా? ఆ పువ్వుకు అంత అందం వచ్చేది కాదా? పేరు వల్ల కూడా అందం ఇనుమడిస్తుంది. పేరులో ఏమున్నది అనుకుంటే అందమైన పేర్ల కోసం ఆధునిక తల్లిదండ్రులు అంతగా ప్రయత్నించరు. ఈ అందం అనేది ఒక్కోసారి సాపేక్షం. అన్ని మతాల్లోనూ, సమాజాల్లోనూ పిల్లలకు పేరు పెట్టడం అనేది అనాదిగా పెద్ద పండుగ. నామకరణం తర్వాతే శిశువు నిజంగా ఈ భూమ్మీద 'ఉనికి'లోకి వచ్చినట్టు! మనిషికి పేరు అనేది దానికదే ఒక చిరునామా. ఎవరికైనా తన పేరును మించిన అందమైన పిలుపు మరొకటి ఉండదు, అంతకంటే మంచి కవితను ఇంకే కవీ రాయలేడు. పేరు అనేది మనిషిని ఎప్పటికీ వదలని హేంగోవర్. ఆ పేరులోని ప్రత్యేకత కంటే, ఆ పేరును మళ్లీ మళ్లీ వినడం వల్ల అది వారికి ప్రత్యేకమైపోతుంది. శిశువు ఈ భూమ్మీదకు రాగానే కూడగట్టుకోగలిగే తొలి సొంత ఆస్తి కూడా ఈ పేరే. ఇంక దాన్ని పెంచుకోవడం, తగ్గించుకోవడం అన్నది ఒక జీవితకాల ప్రయాణం తర్వాతే తేలుతుంది. ప్రాచీన రోమన్ సామ్రాజ్యంలో శుద్ధీకరణ పేరుతో నామకరణోత్సవం జరిగేది. ఆడశిశువులకు ఎనిమిదో రోజున, మగపిల్లలకు తొమ్మిదో రోజున పేర్లు పెట్టేవారు. ఆడపిల్లలు మగపిల్లల కంటే త్వరగా ఎదిగి పరిపూర్ణత్వాన్ని పొందుతారనేది ఈ తేడాకు కారణం. పెట్టిన పేర్లు తికమకగా మారిపోవడం ఒక తమాషా. సుగుణ ఎంతటి గుణవంతురాలో మనకు తెలియదు. కోమలిది ఎలాంటి రూపమో ఊహించలేము. బలవంతరావు బలహీనంగా ఉండకూడదనేం లేదు. పేరుకు తగ్గట్టుగా మనిషి ప్రవర్తనను ఆశించడం కొన్నిసార్లు ఆశాభంగం కావొచ్చు. హరిశ్చంద్రుడు అబద్ధాలకోరు అవ్వకూడదనే కోరుకుంటాం. ధర్మరాజు అవినీతికి పాల్పడితే మరీ ఎక్కువ బాగోదు. పెట్టిన పేరుకు తగ్గట్టుగా ఉండలేక పిల్లలు సతమతమవడం మరో కోణం. కొన్ని పేర్లను కొందరు కుట్రపూరితంగా కూడా వాడుకోవచ్చు. ఉదాహరణకు మోసం. కానీ దాన్ని వాళ్లు ప్రేమ అనొచ్చు, స్నేహం అని పిలవొచ్చు. ఒక యుద్ధానికి ఏం పేరు పెడదామని అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ సలహా అడిగితే, 'అనవసర యుద్ధం' అందామని సలహా ఇచ్చారట బ్రిటన్ ప్రధాని చర్చిల్. తగిన పేరు! జనాలు తాము ఉన్నదాన్ని బట్టి తమ పేర్లను అందమైనవిగానో, వికారమైనవిగానో చేస్తారు అంటారు కెనడా రచయిత ఎల్.ఎమ్.మాంటొగోమెరీ. అది చాలావరకు నిజమే అయినా అన్నిసార్లూ నిజం కాదు. సూర్యకాంతం అంటే మనకు ఇప్పుడు ఒక పేరు కాదు. ఒక గయ్యాళి ముసలి. గిరీశం అంటే నక్కజిత్తులవాడే! భగవంతరావు అని వచ్చిందంటే ఒక స్థాయి మనిషి అనే అర్థం. పరమానందయ్య అనగానే వాలుకుర్చీలో విశ్రాంతిగా కూర్చునే సగటు మధ్యతరగతి మానవుడే. సాహిత్యమో, సినిమానో వేసే ముద్రలవల్ల కూడా పేర్ల స్వభావాలు మారిపోతాయి. కన్యాశుల్కం ఎంత గొప్ప నాటకమైనా లుబ్ధావధాన్లు, సౌజన్యారావు అంటూ పాత్రల పేర్లను వారి స్వభావాలకు తగ్గట్టుగా పెట్టడం కొంతమందికి నాటకీయంగా అనిపించింది. పాత్రకు తగ్గ పేరు పెట్టడం సహజం కాకపోయినా, ఔచిత్యం అనుకున్నారు మన రచయితలు. లేదంటే జనాలే పాత్రల పేర్లను మార్చేయొచ్చు. ఉదాహరణకు మహాభారతంలో 'దుర్యోధనుడి' పేరును సుయోధనుడు అనుకోనివాళ్లే ఎక్కువ. పిల్లల పేర్ల కోసం తల్లిదండ్రులు కొన్నిసార్లే తలలు బద్దలు కొట్టుకుంటారు. కానీ రచయితలు తాము సృష్టించే ప్రతి పాత్ర కోసం ఆ 'పురిటి నొప్పులు' పడాల్సిందే! 'డ్రాకులా' అనగానే దవడల పక్కన తెరుచుకున్న కోరలతో, మెడను కొరికి పచ్చినెత్తురు తాగే భయానక ఆకారం గుర్తొస్తుంది. అన్ని సాహిత్య రూపాల్లో అత్యధికసార్లు (700కు పైన) పునరావృతం అయిన పాత్రగా ఇది గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది. గాథిక్ శైలిలో నిర్మితమైన మధ్య యుగాల యూరోపియన్ భవనాలను ఒక వాతావరణం కోసం వాడుకుంటూ రాసిన గాథిక్ హారర్ సాహిత్యంలో 'డ్రాకులా' పేరుతోనే వచ్చిన నవల ఒక క్లాసిక్. సుమారు 125 ఏళ్ల క్రితం, 1897 మే 26న డ్రాకులా విడుదలైంది. అలాంటి గాథిక్ హారర్ సాహిత్యాన్ని డ్రాకులాకు ముందూ, తర్వాతా అని విభజిస్తారు వెండీ డోనిగర్. ఈ పాత్ర సృష్టికర్త లండన్‌లో స్థిరపడిన ఐరిష్ రచయిత బ్రామ్ స్టోకర్ (1847%-%1912) అనబడే అబ్రహామ్ స్టోకర్. ప్రపంచంలో డిటెక్టివ్ పాత్రలకు మోడల్‌గా నిలిచే షెర్లాక్ హోమ్స్‌ను సృష్టించిన ఆర్థర్ కానన్ డాయిల్ ఈయనకు దూరపు బంధువు కూడా! 'ద ఫేట్ ఆఫ్ ఫెనెల్లా'(1891) పేరుతో 24 మంది రచయితలు రాసిన ఒక గొలుసుకట్టు నవలలో వీళ్లిద్దరూ కూడా భాగమయ్యారు. ఒకసారి లైబ్రరీలో బ్రామ్ స్టోకర్ ఏ పుస్తకాలో తిరగేస్తూవుంటే 'డ్రాకులా' అనే పేరు కంటబడింది. ఆ పేరులో ఆయనకు నిలువెల్లా దుష్టత్వం కనబడటమే కాక, దానికి అలాంటి అర్థమే ఉంటుందనుకున్నాడు. అందుకే ఆ పేరునే తన ప్రతినాయకుడికీ, నవలకూ వాడుకున్నాడు. ఇంతాచేస్తే ఈ డ్రాకులా అనేది ఒక వంశనామం. ఆగ్నేయ యూరప్ దేశమైన రొమేనియా పాలకుడు... వ్లాద్ డ్రాకులా. 15వ శతాబ్దిలో రొమేనియాను పాలించాడు. ఆయన్ని ఆ దేశ జాతీయ హీరోగా ఆరాధిస్తారు. ఈయన డ్రాకులా వంశంలో మూడోవాడు. ఈయన తండ్రి రెండో వ్లాద్ డ్రాకులా. అలాంటి పేరుకు ఈ నవల మచ్చ తెచ్చిందో, ఆ పేరును ఎప్పటికీ నిలిచేలా చేసిందో తీర్పునివ్వడం కష్టం. గులాబీకి గులాబీ అనే తగిన పేరు ఉండటం వల్లే అది పూరాణిగా రాణించిందా, 'డ్రాకులా'కు డ్రాకులా అని పెట్టడం వల్లే అది ఒక పాత్రగా ఇంతగా నాటుకుపోయిందా చెప్పడం కష్టం. అది ఒక మనిషిని తన పేరుకు బదులుగా ఇంకొకటి చెప్పుకొమ్మనడం లాంటిది.

# అంతులేని యోగ సంపద!



'అంతులేని కథ' అనే ఒక సినిమా ఉంది. బాలచందర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా '70వ దశకంలో సంచలన చిత్రం. ఓ కుటుంబ యజమాని తన బాధ్యతల్ని వదిలేసి పారిపోతాడు. పెళ్లీడొచ్చిన పెద్ద కూతురు ఆ భారాన్ని తన భుజాలమీదేసుకుని బండి నడిపిస్తుంది. అనేక సంవత్సరాలు గడిచిన తర్వాత పారిపోయిన పెద్దమనిషి ఇంటికి ఉత్తరం రాస్తాడు. ఇన్నేళ్లూ తాను కష్టపడి సంపాదించిన అంతులేని సంపదతో తిరిగొస్తున్నానని ఆ ఉత్తరంలో చెబుతాడు. ఇల్లంతా పండుగ వాతావరణం. ఆ రోజు రానే వచ్చింది. ఆయన దిగనే దిగాడు. కాకపోతే కాషాయ దుస్తుల్లో, సన్యాసి వేషంలో! షాక్ తిన్న కుటుంబ సభ్యుల్ని ఉద్దేశించి తన ఉత్తరంలో రాసిన సారాంశాన్ని వివరిస్తాడు. తన ఉద్దేశంలో సంపద అంటే భక్తి సంపద, జ్ఞాన సంపద, తపః సంపద, మోక్ష సంపద... ఇవి దండిగా సంపాదించానని చెబుతాడు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఈ సందర్భాన్ని ఒక గొప్ప ఈవెంట్‌గా మలుచుకు నేందుకు 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' అక్కరకొచ్చింది. ప్రధానిని పిలుచుకున్నారు. 3 లక్షల మందితో విశాఖ తీరంలో ఆసనాలు వేయించి, గిన్నిస్ బుక్ సంస్థ నుంచి ప్రపంచ రికార్డు పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుకుంది. గతంలో ఎవరూ చేయని ఘనమైన కార్యాన్నే గిన్నిస్ బుక్ వాళ్ళు రికార్డులోకి ఎక్కిస్తారు. ఆ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్‌లోని తాపేశ్వరం స్వీట్ షాప్ వాళ్లు 29,465 కిలోల బరువు ఉన్న లడ్డూను తయారు చేసినందుకు షాపు యజమాని పోలిశెట్టి మల్లిబాబుకు గిన్నిస్ బుక్‌లో చోటు దొరికింది. రామ్ సింగ్ అనే జైపూర్ వాసి నాలుగున్నర మీటర్ల పొడవైన మీసాలు పెంచి ఈ ఘనత సాధించాడు. ఆంటోనీ విక్టర్ అనే మరో భారతీయుడు చెవుల మీద ఏడు ఇంచుల పొడవైన వెంట్రుకల్ని పెంచాడు. ఇదేమీ చిన్న ఫీట్ కాదు కదా! అందుకే గిన్నిస్ బుక్‌లోకి ఎక్కింది. అట్లాగే చేతి వేళ్లకు ఉన్న గోళ్ళను ఎనిమిదిన్నర మీటర్లు పెంచి ఒకరు, తలకాయతో 46 టాయిలెట్ సీట్లను పగలగొట్టి మరొకరు, 459 స్ట్రాలను ఒకేసారి నోట్లో కుక్కి ఇంకొకరు ఈ ఘనతను సాధించిన వారిలో ఉన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ఈ విశిష్ట ఘనతలు ఆంధ్రప్రదేశ్‌కు రెండు లభించాయి. ఒకే ప్రదేశంలో మూడు లక్షల మందికి పైగా యోగా చేసినందుకు ఒకటి, 22,000 మంది గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలు చేసినందుకు మరొకటి! గిన్నిస్ రికార్డుల కోసం ఎక్కువ మందితో ఒకే చోట డాన్సులు చేయించడం, డ్రమ్స్ వాయించడం, పాటలు పాడించడం వంటి కార్యక్రమాలను సాధారణంగా పెద్ద పెద్ద ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీల వాళ్ళు చేస్తుంటారు. ఇది మరీ పెద్ద రికార్డు కనుక స్వయంగా ప్రభుత్వమే తన భుజాల మీదకు ఎత్తుకుంది. డ్వాక్రా మహిళలు, పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా వెళ్లాలని తాఖీదులు వెళ్లాయి. స్వచ్ఛంద సంస్థలని బలవంతంగా రంగంలోకి దింపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులందరూ హాజరయ్యే బాధ్యతను ప్రభుత్వ అధికారులకు అప్పగించారు. వేలాది బస్సులను ఏర్పాటు చేశారు. టీ షర్టులను, మ్యాట్లను ఉచితంగా అందజేశారు. ఐదు లక్షలు టార్గెట్‌గా పెట్టుకుంటే, అటెండెన్స్ మూడు లక్షల మార్కు దాటింది. కార్యక్రమం విజయవంతం కావడం, ఒకేసారి రాష్ట్రానికి విశిష్టమైన రెండు గిన్నిస్ రికార్డులు లభించటం సహజంగానే ముఖ్యమంత్రిని మిక్కిలి సంతోషపరిచింది. కార్యక్రమం ముగిసిన తర్వాత జరిగిన మీడియా సమావేశంలో అది కొట్టొచ్చినట్టు కనిపించింది. విశాఖపట్నం అంటే తనకెంతో ఇష్టం కనుక ఈ ఘనత విశాఖకు లభించేలా చేశానని అర్థం వచ్చేలా మాట్లాడారు. హుద్‌హుద్ తుఫాను వచ్చినప్పుడు తను విశాఖలోనే బస్సులో కూర్చుని అజమాయిషీ చేసిన సంగతిని గుర్తు చేశారు. ముంబయ్‌ని మించి, విశాఖలో అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు.

# దళిత సర్పంచ్" చంద్రశేఖర్ "ను అవమానపరిచిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి.

టిడిపి నాయకురాలు గుడిసె కృష్ణమ్మ పై

ఎస్సీ.. ఎస్టీ ,.కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి.

(ఎమ్మార్పీఎస్ ,మాల మహానాడు)



ఆత్మకూరు: ఆత్మకూరు భారతదేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న, ప్రతిరోజు ఏదో ఒకచోట దళితులు అవమానాలకు గురి అవుతున్నారు తప్ప, అంటరాని తనం నిర్మూలం కావడం లేదని, దళితుల ఓట్లతో ఎన్నుకోబడి, దళితులను అవమాన పరచడం ప్రజా ప్రతినిధులకు సిగ్గుచేటని దళిత సంఘాల నాయకులు దుయ్యబట్టారు. మంగళవారం నాడు స్థానిక అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, ఆదోని మండలం ధనావరం గ్రామంలో దళిత సర్పంచ్ చంద్రశేఖర్ ను ఎమ్మెల్యే పార్థసారథి బహిరంగ సమావేశంలో వేదిక పైకి రా అంటూ దగ్గరకు పిలుస్తుండగా, పక్కనే ఉన్న టిడిపి మహిళా నాయకురాలు గుడిసె కృష్ణమ్మ సర్పంచి ఎస్సీ "దళిత కులం "చెందిన వాడు అని, ఎమ్మెల్యే చెవిలో ఊదగా వెంటనే ఎమ్మెల్యే ...దళితుడా అయితే రా%ఔ% ఇక్కడ కూర్చో అంటూ ..తన కాళ్ళ క్రింద కూర్చోబెట్టడం" దళిత జాతికి" అవమానమని, ఈ సంఘటన పూర్తిగా ఖండిస్తున్నామని, వెంటనే ఆదోని ఎమ్మెల్యే పార్త సారథి, మరియు టిడిపి మహిళా నాయకురాలు గుడిసె కృష్ణమ్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేసి ,కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లె ఎలిసా, మురారి మల్లయ్య, బాసిపోవుల దరగయ్య ,ఎం బుజ్జన్న, పెరుమాళ్ళ చింతలయ్య, సగినాల రవికుమార్, ఎస్ వెంకటరమణ, రాఘవేంద్ర ,క్రిస్టఫర్, రామారావు, వెంకటరమణ, మొదలగు వారు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు "శక్తి" యాప్ ఓ రక్షణ కవచం..

- మహిళల భద్రత కోసం

శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111

- అత్యవసర సమయాల్లో కాల్ చేసినా, మెసేజ్ చేసిన స్పందించేలా వాట్సాప్ నంబర్.

- జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు, ప్రజలకు శక్తి యాప్, శక్తి వాట్సాప్ నెంబర్ గురించి విస్తృతంగా అవగాహన..

- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, పాఠశాలలు, కళాశాలల్లో శక్తి యాప్, శక్తి వాట్సాప్ పై అవగాహన కార్యక్రమాలు..





కర్నూలు : : జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రతకు శక్తి యాప్, శక్తి టీం వాట్సాప్ ద్వారా శక్తి టీం బృందాలు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కావడంతో శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలను విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తున్నారు. మహిళల భద్రతకు శక్తి యాప్ ఓ రక్షణ కవచం అని తెలియజేశారు. జిల్లాలోని పలు పాఠశాలలు ,జూనియర్ కళాశాలల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, అంగన్వాడీ కేంద్రాలు ఇతర రద్దీ ప్రదేశాలలో, శక్తి టీమ్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ , భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112 మరియు బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

**"శక్తి" వాట్సాప్ నెంబర్... 7993485111.**

మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు "శక్తి" వాట్సాప్ నెంబర్ శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111 ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ అందుబాటులోకి తేవడం జరిగిందని తెలియజేశారు. మహిళలు శక్తి వాట్సాప్ నంబర్ కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. డయల్ – 112, 181, 1098, 1930 నెంబర్ల యొక్క ఉపయోగాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడటం వలన ఉపయోగాలు, బాల్యవివాహాలు, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు.

# శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలం వేల్పునూర్ గ్రామంలో. ఎం ఆర్ పి ఎస్ మరియు అనుబంధ సంఘాల కమిటీ ఎన్నిక.



ఆత్మకూరు : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ,సలహా మేరకు వెలుగోడు మండలం వేల్పునూరు గ్రామంలో జిల్లా ఉపాధ్యక్షులు వాదం నాగశేషులు మాదిగ అధ్యక్షతన వెలుగోడు మండలం ఇంచార్జి జిల్లా అధికార ప్రతినిధి భాషాపోగుల దరగయ్య మాదిగ మరియు కో ఇంచార్జి లు బి.ఆరోగ్యం, వెంకటేశ్వర్లు, వి. వెంకటరమణ నవీన్ మాదిగలు ముఖ్య అతిథులుగా పాల్గొనీ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి. కమిటీలను ఏర్పాటు చేశారు. ఎం ఎస్ పి.కి ఎం. బాల రంగస్వామి మాదిగను , ఎమ్మార్పీఎస్. కు పి.యోగేంద్ర మాదిగను మరియు ముఖ్య నాయకత్వాన్ని ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం.

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి









దేవనకొండ : ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు లు ఆరోపించారు.మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నల్లచెల్లిమల శాఖ మహాసభలు ఆ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సీపీఐ సర్కిల్ నందు పార్టీ సీనియర్ నాయకులు పెద్ద. రంగన్న జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ర్యాలీగా వెళ్లి కమిటీ హాల్ నందు శాఖ మహాసభలు శాఖ కార్యదర్శి చాకలి. బజారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ...దేశంలో ఉన్నటువంటి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ప్రజలు ధనవంతులయ్యారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆరోపించారు. ఆదానీ, అంబానీలు ధనవంతులైనంత మాత్రాన దేశం అభివృద్ధి చెందినట్లు కాదని, ప్రధాని నరేంద్ర మోడీ అనుసరించే విధానాల వల్ల పేదలు ఎప్పటికీ ధనవంతులు కాలేరని పేర్కొన్నారు. మనిషికి 5 కిలోల బియ్యం ఇచ్చి వీటితో సరిపెట్టుకోండని చెబుతున్నటువంటి నరేంద్ర మోడీకి వారి కష్టాలు తెలియట్లేదని వారు దుయ్యబట్టారు. అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనం తీసుకొని వచ్చి దేశంలో ఉన్నటువంటి ప్రజల అకౌంట్లో 15 లక్షలు వేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా ఎవరి అకౌంట్లో చిల్లీ గవ్వ వేయలేదన్నారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలని ప్రైవేట్ సంస్థలుగా మార్చి,అమ్ముతున్నాడని,ప్రజా ఉద్యమాలు చేస్తే వారి మీద కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తూన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి పాలకులు, నాయకులు కూడా మోడీకి భజన చేస్తున్నారే తప్ప ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుండ్రేవుల ప్రాజెక్టును ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని అలాగే వేదవతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. ఈ శాఖ మహాసభలలో పార్టీ నాయకులు చాకలి. నరసింహులు, ఈడిగ. రంగస్వామి, బరిగెల. కిష్టన్న, గొల్ల. నాగరాజు, బోయ.లక్ష్మన్న, చాకలి.దుబ్బన్న, నరసింహులు చంటి, కమ్మ. ఉచిరప్ప, భూపేష్, యువజన సంఘం నాయకులు భాస్కర్, రాజు, ఎర్రిస్వామి, రమేష్, నరేష్, విజయ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శాఖా నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. శాఖ కార్యదర్శిగా..ఎర్రిస్వామి సహాయ కార్యదర్శిగా..చంటి, రమేష్ వీరితోపాటు 15 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు తెలిపారు.

# దళితుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న జగన్

సింగయ్య మృతికి జగనే కారణం

టిడిపి నేత: కదిరికోట ఆదెన్న



కర్నూలు జిల్లా : ,ఎమ్మిగనూరు. వైసీపీ అధినేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా దళితుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, దళితుల ఆత్మ ఘోషలతో... మరోసారి జగన్ పతనం ఖాయమని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. ఆయన మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ... 2019లో అధికారం చేపట్టిన తర్వాత తొలి ఏడాది లో కరోనా సమయంలో దళితుడైన డాక్టర్ సుధాకర్ ను మానసికంగా వేధించి అతని మరణానికి జగనే కారణమవడంతో డాక్టర్ సుధాకర్ ఆత్మ ఘోషించిన ఫలితంగానే 2024 లో అధికారం కోల్పోయారని తెలిపారు.2025 లో వైసిపి ప్రతిపక్షపాత్ర తొలి ఏడాదిలో పల్నాడు జిల్లా, రెంటపాళ్ళ పర్యటనలో... మాజీ సీఎం జగన్ కారు కిందపడి మృతి చెందిన దళితుడైన సింగయ్య ఆత్మఘోషతో 2029 ఎన్నికల్లో ఒక్క సీటు రాకుండా భూస్థాపితం కావడం ఖాయమన్నారు. దళితుల ఆత్మల ఘోషలే జగన్ పతనానికి నాంది పలుకుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన కారు టైర్ కింద సొంత పార్టీ కార్యకర్త పడి నలిగిపోతుంటే... కారు ఆపకుండా ముళ్ళ పొదల్లోకి ఈడ్చి పడేయించిన జగన్ కు మానవత్వం లోపించింద న్నారు. చంద్రన్న నేతృత్వంలోని కూటమి ఏడాది పాలన సుపరిపాలనగా ప్రశాంత వాతావరణం అన్ని వర్గాల ప్రజలలో ఏర్పడిందన్నారు. నేడు చంద్రన్న పాలన - చల్లని పాలనగా కొనసాగుతుందన్నారు. సింగయ్య మృతి పై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని కదిరికోట ఆదెన్న డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రోజా ఆర్ట్స్ ఉసేని తదితరులు పాల్గొన్నారు.

# మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు :- ఏఓ సురేష్ బాబు



తుగ్గలి: వ్యవసాయ రంగంలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ముక్కెళ్ళ గ్రామంలో " పొలం పిలుస్తుంది" కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులతొ కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఏఏ పంటలకు, ఎప్పుడెప్పుడు, ఏఏ ఎరువులు వేయాలి, పంటలకు చీడపీడలు ఆశిస్తే తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గూర్చి రైతులకు వివరించారు. అనంతరం రైతుసేవా కేంద్రంలో సర్పంచ్ సలహాదారుడు రామచంద్ర అధ్యక్షతన గ్రామ రైతులతొ సమావేశామయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న వేరుశనగ విత్తనాలు ఎవరికైనా కావాలంటే ఇస్తామన్నారు. అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా పై సందేహాలుంటే తన ద్రుష్టికి తీసుకురావాలని ఆయన రైతులకు సూచించారు. కౌలు రైతులు కౌలు కార్డులను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మల్లేష్, గ్రామ వ్యవసాయ సహాయకుడు తిమ్మప్ప, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు



ఆలూరు : ఆలూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి. ఆలూరు ఎక్సైజ్ అధికారులు కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో మాదకద్రవ్యాలు సేవించడం వలన వచ్చే అనర్థాల గురించి తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులు మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలని భావిభారత పౌరులుగా సమాజాభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, ఎక్సైజ్ సి ఐ లలితాదేవి, సబ్ ఇన్స్పెక్టర్ లు నవీన్, షరీఫ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరివేన మరియు నల్ల కాల్వ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం.



ఆత్మకూరు : ఆత్మకూరు మండలం లోని కరివేన మరియు నల్ల కాల్వ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఇందులో మండల వ్యవసాయ అధికారిని హేమలత మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలలో యాజమాన్య పద్ధతులు వివరించారు .మొక్కజొన్న పంటలు కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటికీ కలిపి పిచికారి చేయాలని తెలిపారు. బెట్ట పరిస్థితులు రాకుండా 19.19.19 లేదా 10-0-45 ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. గ్రామాలలోని రైతులందరూ తమ రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు మరియు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. అధీకృత లైసెన్స్ ఉన్న డీలర్ దగ్గరే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తీసుకోవాలని సూచించారు .రసీదు నందు లాట్ నెంబర్ ,తయారు తేదీ ,గడువు తేదీ, డీలర్ సంతకంతో తీసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ టెక్నికల్ అసిస్టెంట్ కలాం, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, రైతు సేవ కేంద్ర సిబ్బంది శివ శంకర్ నాయక్ ,కావ్య మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



# బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ సామాజిక సేవ అద్వితీయం.

విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఎంఈఓ టు ఉష





సత్యవేడు : బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక సేవ అద్వితీయమని తిరుపతి జిల్లా సత్యవేడు మండల విద్యాధికారి టు ఉష కొనియాడారు. బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ అధ్యక్షులు శరవణన్ కుమార్తె ఎస్.అక్షయ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని వాటర్ ట్యాంక్ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రిని ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ టు ఉష మాట్లాడుతూ విద్యాభ్యాసంలో ప్రాథమిక విద్య కీలకమన్నారు. ఉపాధ్యాయులు కూడా పిల్లల సామర్థ్యాలకు తగినట్టు సులువైన పద్ధతిలో విద్య బోధించాలని సూచించారు.కేవలం ప్రతిరోజు పాఠశాలకు హాజరైతే సరిపోదని, పిల్లలకు పాఠ్యాంశాలపై అవగాహన కల్పించి అర్థమయ్యేటట్లు నేర్పించాలన్నారు. తదనంతరం పాఠశాలలోని పిల్లలకు బిలీవ్ ఎఫెక్టివ్ సర్వీస్ ట్రస్ట్ అధ్యక్షుడు శరవణన్ తో కలిసి ఎంఈఓ టు ఉష పిల్లలకు నోటు పుస్తకాలు,జామెంట్రీ బాక్స్,పెన్ను పెన్సిల్,రబ్బర్,స్కేల్ తదితర విద్యాసామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శివకుమారి,ట్రస్ట్ ట్రెజరర్ కృష్ణవేణి,సభ్యులు కృష్ణ, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు తెరిసా జూనియర్ కళాశాల నందు.

విద్యార్థిని విద్యార్థులకు మాదక ద్రవ్యముల దుష్పరిణామములు గూర్చి అవగాహన సదస్సు.





ఆత్మకూరు : రాజశ్రీ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరింటెండెంటు నంద్యాల వారు ఎస్ రవి కుమార్ వారి ఆదేశాల మేరకు ఆత్మకూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఈ. మోహన్ రెడ్డి గారు వారి సిబ్బంధితో కలిసి థెరిసా జూనియర్ కళాశాల ఆత్మకూర్ పట్టణము నందు విద్యార్థిని , విద్యార్థులకువి ,మాదక ద్రవ్యముల వినియోగము , వాటి దుష్పరిణామంలు, గూర్చి అవగాహన సదస్సు నిర్వహించడమైనది . ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ గారు మరియు కాలేజీ లెక్చరర్లు పాల్గొన్నారు . తదుపరి ఎవరైనా మాదక ద్రవ్యములు తయారుచేసిన రవాణా చేసిన అమ్మిన మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరడమైనది సమాచారం కొరకు టోల్ ఫ్రీ.నో.14405, ఫోన్. 9440902585, 8328307774, 9177299067


# రికార్డులు సరిగా లేని ట్రాక్టర్లను సీజ్ చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి.



పీలేరు : కలికిరిలో రికార్డులు లేని ట్రాక్టర్లను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి మంగళవారం సాయంత్రం సీజ్ చేశారు. కలికిరి మండలం కలికిరి పట్టణంలో పీలేరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి వాహన తనిఖీలు నిర్వహించారు . ఈ తనిఖీలలో రెండు ట్రాక్టర్ల కు సరైన రికార్డులు మరియు డ్రైవర్లుకు లైసెన్స్ లు లేక పోవడంతో 12,500 రూపాయలు జరిమానా విధించి కలికిరి పోలీస్ స్టేషన్ లో వాహనాలను అప్పగించినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి మాట్లాడుతూ పీలేరు ఆర్టీఓ కార్యాలయ పరిధిలో ఎక్కడైనా రికార్డులు, లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీ లలో కానిస్టేబుల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# రామ తారక మంత్రం సర్వజీవులకు సద్గతులను ప్రసాదిస్తుంది :- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి

మిడుతూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు



కర్నూలు : : రామ తారక మంత్రం సర్వజీవులకు సకల పాపముల నుండి ఉపశమనంతో పాటు, ఉత్తమ గతులను ప్రాప్తింప చేస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకుడు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మిడుతూరులోని శ్రీకృష్ణ మందిరంలో నాలుగు రోజుల కార్యక్రమాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. డోన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రముఖ ధార్మిక ప్రవచకులు డాక్టర్ తొగట సురేశ్ బాబు మాట్లాడుతూ శ్రీమద్రామాయణము లోని వివిధ పాత్రలు సమాజానికి ఎలా అన్వయం చేసుకోవాలో అందులోని ఆదర్శాలను, లోక నీతిని దృష్టాంతాలతో వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచారకులు చెంచు రామ్మోహన్ రావు, భజన మండలి అధ్యక్షుడు బన్నూరు రామకృష్ణారెడ్డి, దాలు చిట్టిబాబు, భజన నారాయణ, మదన మోహనాచారి, అర్చకులు అన్నమరాజు వెంకట్రామయ్య, మధు, సంపంగి వెంకటేశ్వర్లు, కిరణ్, జనార్దన్ యాదవ్, వెంకటేశ్వర్లు, జయరాములు యాదవ్, శివ, నాగ సుబ్బడు, భజన మండలి సభ్యులు, పలువురు స్థానిక భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక కాలంలో వెట్టిచాకిరికి శ్రమ దోపిడికి గురవుతున్న
# గృహ కార్మికుల కు సంక్షేమ చట్టాన్ని చేయాలి.

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**(మరో ఉదయం) :** ఆధునిక కాలంలో గృహ కార్మికుల ఉ వెట్టి చాకిరికి,శ్రమ దోపిడికి గురవుతున్నందున వారి సంక్షేమానికి సమగ్ర చట్టం చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారంనాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) అధ్వర్యంలో గృహ కార్మికుల ముసాయిదా చట్టం 2025 పై వర్క్ షాపు నిర్వహించారు. ఈ సదస్సు లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ తరతరాలుగా ఎస్సీ ఎస్టీ బిసి లు ఆకలి అవమానలు మన మూలలలో వున్నాయని ఆధునిక కాలంలో గృహ కార్మికుల రూపంలో లో ఎస్సీ ఎస్టీ బిసి మహిళలు అవమానలకు ఆకలికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. గృహ కార్మికుల సంక్షేమ చట్టం చేయాలని ముఖ్యమంత్రి, మంత్రు దృష్టి కి తీసుకవెళుదామన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రశ్నించి పోరాడితేనే బానిసత్వం నుండి విముక్తి కలుగుతుందన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ గృహ కార్మికుల సంక్షేమానికి చట్టం చెస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక లో మరియు భారత్ జొడో యాత్ర రాహుల్ గాంధి గారు సైతం ఇచ్చిన హామి ని నెరవర్చాలని కొరారు.. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల వరకు గృహ కార్మికులు వున్నారని ,వీరిలో ఎక్కువ మంది ఎస్సీ ఎస్టీ బిసి,మైనారిటీలే వున్నారన్నారు. అదే విధంగా 95 % శాతం మహిళలే. గ్రామీణ ప్రాంతాలలో పని లేక బతుకు దెరువు కొసం నగరాలకు వలస వెళ్ళుతున్నారన్నారు.ఒక్క హైదరాబాదు నగరంలో లోనే పది లక్షల మంది గృహ కార్మికులు ఇండ్లలలో పని చేస్తూ కనీస వేతనం అందక శ్రమ దొపిడికి గురవుతున్నారు.శారీరకంగా, మానసికంగా, లైంగిక వేధింపులకు గయరవుతున్నారన్నారు.,దొంగతనాల పేరుతో సైతం హింసించ బడుతున్నారని తెలిపారు..విరికి బీమా,పెన్షన్,సెలవులు లేవని, చాలా కాలం నుండి వారంలో ఒక రోజు సెలవు దినం కావాలని ప్రభుత్వాలకు విన్న విస్తున్న పట్టించుకొవడం లేదన్నారు. పనులు చెసి అనారోగ్యాల పాలవుతన్న వారికి భీమా సౌకర్యము లేక ఆర్ధికంగా అనేక బాధలు పడుతున్నారన్నారు. పెన్షన్ సౌకర్యం లేక అర్ధాకలితో అలమటిస్తున్నారని ఒక్కొ కార్మికురాలు రోజు కు మూడు,నాలుగు ఇండ్లలలో పని చెసిన నెల అదాయం పది వేలు దాటడం లేదన్నారు కార్మిక శాఖ కనీస వేతనాల నోటిపికేషన్ కాగితాలకే పరిమితమైనదని, స్వంత ఇళ్ళు లేక ఇంటి కిరాయిలు,పిల్లల పిజులు,ఆసుపత్రి ల ఖర్చులు లేక ఆవస్థల పాలవుతున్నారన్నారు. ఇటువంటి అనేక దుస్థితిలో గృహ కార్మికులు దిన దినం గండలాగా జీవితాలను కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలో గృహ కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకొవాలని 14 సంవత్సరాల క్రితం ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ సూచించిన, 2025 జనవరిలో దేశ సర్వోత్తమ న్యాయ స్థానం ఆదేశించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహ కార్మికుల సంక్షేమానికి చట్టాన్ని రూపొందించడం లేదన్నారు.గృహ కార్మిక ఉద్యమ విజ్ఞప్తి తో నల్సార్ యూనివర్శిటీ రూపొందించిన గృహ కార్మికుల ముసాయిదా చట్టం 2005 ను రూపొందించినదని తెలిపారు. ఈ డ్రాఫ్ట్ చట్టాన్ని జూన్ 17 రాష్ట్ర కార్మిక శాఖ అంజయ్య భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ సంఘాలు రాష్ కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ కు అందజేశామని తెలిపారు కనుక ఇ ముసాయిదా చట్టాన్ని చర్చించి మరింత సమగ్రంగా మార్చి చట్టాన్ని అమలు చేయాలని,వారి సంక్షేమానికి గృహ కార్మిక సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని కొరారు.చట్టం చెసిన రాష్ట్రంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు.ఈ వర్క్ షాప్ లో నల్సార్ న్యాయ విద్యార్థి అఖిల్ సూర్య గృహ కార్మికుల ముసాయిదా చట్టం 2025 లోని వివిధ సెక్షన్లను వివరించారు.ఈ సదస్సు లో గృహ కార్మి సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల,ఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు అనురాధ,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.ప్రసాద్, పియంసి రాష్ట్ర కన్వీనర్ ఎస్.శివలింగం, జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్,మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాం ప్రసాద్,హైకోర్టు న్యాయ వాదులు సాధిక్, రమేష్ ,ఎద్దు దివాకర్,డి ఎల్ ఫ్ నాయకులు తలారి సత్యం, వివిధ సంఘాల నాయకులు గుర్రం పల్లి ప్రసాద్,ఉమ,దుబాషి సంజీవ్, శారద,హన్మకొండ దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్‌వోలో ఈ ఐదు కీలక మార్పుల గురించి మీకు తెలుసా..?




ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ 2025 సంవత్సరంలో తన సభ్యుల కోసం అనేక ప్రధాన మార్పులను చేసింది. ఇది ప్రక్రియలను సులభతరం, డిజిటల్, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులు ఉద్యోగులకు మాత్రమే అనుకూలమైనవి కావు. కానీ అది వారి పొదుపు, పెన్షన్ సంబంధిత విషయాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ ఐదు ప్రధాన మార్పులను మనం అర్థం చేసుకుందాం.

**మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం సులభతరం:**

ఇప్పుడు మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం చాలా సులభం అయింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటే, మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రం లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, అక్టోబర్ 1, 2017 కి ముందు సృష్టించబడిన వారు, కొన్ని సందర్భాల్లో కంపెనీ నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ఈ మార్పు ఉద్యోగుల సమయం, శ్రమను ఆదా చేయడంలో సహాయపడుతుంది.

**పీఎఫ్ బదిలీ ప్రక్రియ వేగవంతం:**

గతంలో ఉద్యోగాలు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియ. దీనికి కంపెనీ ఆమోదం అవసరం. కానీ జనవరి 15, 2025 నుండి దానిని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా సందర్భాలలో పాత లేదా కొత్త కంపెనీ ఆమోదం అవసరం ఉండదు. మీ ఆధార్‌తో లింక్ చేయబడి, వివరాలు (పేరు, పుట్టిన తేదీ, లింగం) సరిపోలితే, పీఎఫ్ బదిలీ వేగంగా జరుగుతుంది. ఇది మీ పొదుపు నిర్వహణ, కొనసాగింపును నిర్ధారిస్తుంది.

**కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ**

జనవరి 1, 2025 నుండి కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించింది. ఇప్పుడు పెన్షన్ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపబడుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు కోసం పెన్షన్ చెల్లింపు ఆర్డర్ ఒక ప్రాంతీయ కార్యాలయం నుండి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చేది. దీని వలన ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ ముగిసింది. అలాగే, పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించగలిగేలా కొత్త లింక్ చేయడం తప్పనిసరి.

**అధిక జీతంపై పెన్షన్ కోసం స్పష్టమైన నియమాలు:**

అధిక జీతం ఆధారంగా పెన్షన్ తీసుకోవాలనుకునే ఉద్యోగుల కోసం పెన్షన్ నియమాలను ?స్పష్టం చేసింది. ఇప్పుడు అందరికీ ఒకే ప్రక్రియ అనుసరించబడుతుంది. ఉద్యోగి జీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, అతను అదనపు సహకారాలు చెల్లిస్తే అతను అధిక జీతంతో పెన్షన్ పొందవచ్చు. ప్రైవేట్ ట్రస్టులను నడుపుతున్న కంపెనీలు కూడా %జూఖీూ% నియమాలను పాటించాల్సి ఉంటుంది. ఈ నియమం పెన్షన్ మొత్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

**సరళీకృత ఉమ్మడి ప్రకటన ప్రక్రియ:**

జనవరి 16, 2025న జాయింట్ డిక్లరేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పుడు తప్పు లేదా అసంపూర్ణ సమాచారాన్ని సరిదిద్దడం సులభం అవుతుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా ఉంటుంది. ఈ మార్పులు ఉద్యోగులు, పెన్షనర్లకు సేవలను మరింత మెరుగుపరుస్తాయి.

# ఎస్సీ ఎస్టీ లకు రక్షణ కల్పించలేరా

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆగ్రహం




**(మరో ఉదయం)** :మెదక్ జిల్లాలో ఎస్సీ ఎస్టీ లకు రక్షణ కల్పించలేరా అని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అగ్రహం వ్యక్తం చేశారు.. మంగళవారం నాడు మెదక్ కలెక్టర్ కార్యాలయం లో అట్రాసిటి, భూమి ,ఎస్సీ, ఎస్టీ ల సమస్యల పై సమీక్ష చేశారు.ఈ సమావేశం లో దళిత సంఘాల నాయకులు పి.శంకర్,దుబాషి సంజివ్,మైసయ్య,రాజు,మురళి తదితరులు వివిధ సంఘటనలు చైర్మన్ దృష్టి కి తీసుకవచ్చారు.డిబిఎఫ్ నాయకులు పి.శంకర్ మాట్లాడుతూ నిజాంపేట్ మండలం బచ్చురాజ్ పల్లిలో దళిత రైతు పై దాడి చెసిన నిందితులును అరెస్టు చెయలెదన్నారు.చేగుంట మండలం రెడ్డిపల్లిలో దాడి చెసిన పట్టించుకొవడం లేదని,మా అక్కను నిర్భంధించారని బాధితుడు సురేష్ విన్నవించారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గౌతొజి




గూడ సాంఘిక బహిష్కరణ కేసులో నేటికి చార్జిషిటు వెయలేదని తెలిపారు. చేగుంట మండలం లోని పొలంపల్లి లో దళితుల భూములను అక్రమించారని వివరించారు. ఇందుకు స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తూ ఎస్సీ ఎస్టీ లకు రక్షణ ఏది అని ప్రశ్నించారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని ఎస్పి,అడిషనల్ ఎస్పిని ఆదేశించారు. అడిషన్ ల్ ఎస్పీ మహెందర్ మాట్లాడుతూ తుప్రాన్ సబ్ డివిజన్ లో అయిదు అట్రాసిటి సంఘటనలు జరిగాయని డిఎస్పి విచారణ పూర్తి చేశారని రెండు రోజుల్లో అరెస్టు చెస్తామని తెలిపారు.

### పౌర హక్కుల దినోత్సవానికి సమయం ఇవ్వలేరా

ప్రతి నెల చివరన జరపాల్సిన పౌర హక్కుల దినోత్సవాన్ని జరిపెందుకు నెలలో ఒక రోజు తహసీల్దారు, ఎస్.ఐ లు సమయం ఇవ్వలేరా అని అడిషనల్ కలెక్టర్ ను ప్రశ్నించారు. సంవత్సరం యాక్షన్ ప్లాన్ రూపొందించి పౌర హక్కుల దినోత్సవం జరిపి కుల వివక్ష అంటరానితనాన్ని రూపుమాపాలని తెలిపాతరు ప్రభుత్వ పథకాల లైన అంబేద్కర్ విద్యానిధి,కులాంతార వివాహ తదితర పథకాల పై ప్రచారం చేయాలన్నారు. ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.శమ్నపూర్ తదితర అట్రాసిటి ఫాల్స్ గా మారుచిన కేసులను తిరిగి విచారణ జరపాలని ఎస్సీ, డిఎస్పిల లను ఆదేశించారు. జిల్లా కేంద్రం లో అంబేద్కర్ భవన్ కు 15 రోజులలో స్థలం కేటాయించాలని అదేశించారు.మెదక్ ,నర్సాపూర్, నిజాంపేట్ లో తొలగించి న మహనీయుడు అంబేద్కర్ విగ్రహలను తొలగించి సంవత్సరాలు గడుస్తున్న తిరిగి ప్రతిష్ఠించాలన్నారు.మెదక్ పట్టణంలో ని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లను ఎస్సీ లకు ఎందుకు కేటాయించరని ప్రశ్నించారు.బెస్ట్ అవలెబుల్ పథకంలో నిధులు విడుదల చేయకపొవడంతో విద్యార్థులు నరకము అనుభవిస్తున్నారని డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ తెలిపారు. ఈ సమావేశం లో అర్డిఒలు,డిఎస్పి లు ,.రాష్ట్ర కమిషన్ సభ్యులు ప్రవిణ్,జిల్లా శంకర్,నీలాదేవి,లక్ష్మినారాయణ ,రాము బాబు నాయక్ ,డిఎస్ డిఓ విజయలక్ష్మి ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.కమిషన్ చైర్మన్, సభ్యులకు జిల్లా కలెక్టర్ తన చాంబార్ లో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.

## భక్తుల పాలిట కొంగు బంగారం శ్రీ మానసా దేవి



: వరికుంటపాడు : భక్తుల పాలిట కొంగు బంగారం గా పిలవబడేటువంటి చల్లా వంశస్థుల ఆరాధ్య దేవతగా విరాజిల్లుతున్న శ్రీ మానసా దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాల లో రెండవ రోజు శనివారం సందర్భంగా ఉదయం నుండి గణపతి పూజ, నవగ్రహ పూజ, శ్రీ సూక్తా, పురుష సూక్త, సర్పసూక్త, మానసా దేవి హోమాలు, చండీ హోమము, మహా నివేదనము వంటి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం శ్రీ అశ్వత్థ నారాయణ కళ్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి గ్రామంలోని పురవీధులలో అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం పలు రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆలయాన్ని పలు రకాల విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు.

## వీర శైవ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు

ఆలూరు : శనివారం బళ్లారి లోని బసవ భవన్ నందు అఖిలభారత వీరశైవ లింగాయితీ సంఘము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన్న ఈ సంవత్సరము ఎస్ ఎస్ ఎల్ సి నందు మంచి మార్కులు సాదించిన వీరశైవ విద్యార్థులకు ప్రతిభ అవార్డుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా ఆలూరు టీడీపీ ఇంచార్జ్ బి.వీరభద్ర గౌడ్ ,ఆలూరు నియోజకవర్గ వీరశైవ లిగాయితి కుటుంబ సభ్యులు తదితరులు.



## విజ్ఞాన పీఠం ఉన్నత పాఠశాలలో
## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

కర్నూలు :కర్నూలు నగర శివారు జీ. పుల్లారెడ్డి నగర్ లోని విజ్ఞాన పీఠం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 11వ ప్రపంచ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. 21-6-25 తేది ఉదయం 6:30 గంటలకు నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త అనంత విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ యోగ అనేది మనిషిని మానసికంగా, శారీరకంగా వికసితం చేస్తూ , జీవితాన్ని సమగ్ర దిశలో పయనింప చేయడానికి ముఖ్యసాధనమని తెలిపారు. ఇది కేవలము వ్యాయామం కాదు. శరీరము ,బుద్ధి, మనస్సు మూడు బాగుంటేనే వికాసవంతుడవుతాడని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా విజ్ఞాన పీఠం వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.రామిరెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈరోజు ఐక్యరాజ్యసమితిలో యోగాను ఇంకా విస్తరించడానికి ప్రపంచవ్యాప్తంగా 177 దేశాలలో అందరి ఆరోగ్యం కోరుతూ ముందుకు వెళుతున్నారని తెలిపారు. యోగా అనేది ప్రపంచంతో ,ప్రకృతితో ఏకత్వమై కనుగొనే మార్గమని కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ మద్దిలేటి , చంద్రమోహన్, సుబ్రహ్మణ్యం, రణధీర్ రెడ్డి, సుదర్శన్ రావు, స్వర్ణలత ,నాగేశ్వర్ రెడ్డి , శ్రీనివాస్ ,సోమయ్య, వంశీ రాఘవ , హిమాయత్ , రేణుకా, నాగిరెడ్డి, రఘు తదితరులు పాల్గొని ప్రసంగించారు

## యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం
## :- ఎంపీడీఓ విశ్వమోహన్



తుగ్గలి : యోగాసనాలు చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ విశ్వమోహన్ తెలిపారు. మండల కేంద్రమైన తుగ్గలి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి, యోగాంధ్ర నోడల్ అధికారి డా" అమర్నాథ్, మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు, మండల విధ్యాధికారి రమావేంకటేశ్వర్లు గౌడ్, డిప్యుటీ ఎంపీడీఓ శ్రీహరి, సర్పంచ్ రవి, మాజీ జడ్పీటీసీ వరలక్ష్మి లు పాల్గొని, యోగా చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు చందునాయక్ యోగాసనాలు వేయగా, అధికారులు, విద్యార్థులు అతనిని అనుసరించి యోగాసనాలు వేశారు. ఈసందర్భంగా డా" అమర్నాథ్ మాట్లాడుతూ యోగాసనాలు వేయడం ద్వారా శారీరక, మానసిక రుగ్మతలు దరిచేరవని తెలిపారు. ప్రతి ఒక్కరు రోజు యోగా చేయాలని ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.



## అమలాపురం గ్రామంలో
## 11వ అంతర్జాతీయ యోగాంధ్ర దినోత్సవం.




ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం అమలాపురం గ్రామంలోని 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా యోగాంధ్రకార్యక్రమం నిర్వహించారు. అమలాపురం గ్రామంలో ఎంపీపీ హైస్కూల్ ఆవరణములోయోగా 0ద్రదినోత్సవ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాటిడిపి మండల అధ్యక్షుడు రోడ్డ రవీంద్రబాబు ఆధ్వర్యంలో రొడ్డ రవీంద్రబాబుయోగ శాసనాలు చేయగాఅతనిని అనుసరించుకొని ప్రతి ఒక్కరూ మహిళలు పురుషులు బాలురు యోగాసనాలు చేయడం జరిగింది.యోగ సనాలు చేయడ0 ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయం రమణ. అమలాపురం గ్రామ సెక్రెటరీ రాజు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి భాష పోగు దరగయ్య.అంగన్వాడీ టీచర్స్ ఎం.కలావతి. కోడి బుజ్జి. బుక్ కీపర్ కోడిసుజాత. ఆశ వర్కర్ లక్ష్మీదేవి. విద్యా కమిటీ చైర్మన్ మల్లయ్య. వైస్ చైర్మన్ భాష పోగుల రాజు. మహిళలు పురుషులు ఎక్కువ సంఖ్యలు పాల్గొన్నారు.

## ఈ ద్విచక్ర వాహనాలకు అధిక డిమాండ్..
## దేశంలో అత్యధిక అమ్మకాలు!

భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ మార్కెట్లో భారతదేశం అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ ఔట్‌లుక్-2025లో తెలిపింది.

**2024లో డిమాండ్ 10 శాతం పెరిగింది:**

గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా త్రీ-వీలర్ మార్కెట్ ఐదు శాతం క్షీణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహనాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీ-వీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20 శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారతదేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15 శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి.

**డ్రైవ్ పథకం నుండి ప్రయోజనం పొందండి:**

2024 లో విద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57 శాతం వాటాను కలిగి ఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడు శాతం ఎక్కువ. కొత్త డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈ పెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024 లో ఈ వాహనాల ప్రపంచ అమ్మకాలలో

# కూటమి ప్రభుత్వంలో కస్తూరిబాలకు కొత్త వెలుగులు

అదనపు భవనాల నిర్మాణాలకు భారీగా నిధులు

కొత్త భవనాలకు స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

పేదల చదువుల కోసం ఎంతైనా ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఇది.. ఎమ్మెల్యే



రాప్తాడు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కస్తూరిబా విద్యాలయాలకు కొత్త వెలుగులు వస్తున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాలకు అదనపు



భవనాల నిర్మాణానికి స్థలాన్ని ఆమె పరిశీలించారు. అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లలకు అనుకూలంగా ఉండే చోట భవనాలు ఉండాలని.. నిర్మాణాలు ఎలా ఉండాలన్నది అధికారులతో చర్చించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని.. వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతముందు కస్తూరిబా పాఠశాలను ఆమె పూర్తి స్థాయిలో పరిశీలించారు. భోజనాలు, స్టోర్ వంటి వాటిని పరిశీలించి.. అక్కడ కొన్ని లోపాలకు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడారు. ఆడ పిల్లలు అన్నివిషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు, మాయ మాటలు చెప్పే వారితో అప్రమత్తంగా ఉండాలన్నారు. మీకు ఏమాత్రం అనుమానం వచ్చినా ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. మీ దృష్టి చదువు మీద మాత్రమే ఉండాలన్నారు. పాఠశాలలో క్రీడల్ని కూడా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వారికి చదువుతో పాటు శారీరంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆత్మకూరు, కురుగుంట, కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి కస్తూరిబా పాఠశాలల్లో అదనపు భవనాల నిర్మాణాల కోసం ఒక్కొక్క పాఠశాలకు 1కోటి 25లక్షలు చొప్పున నిధులు మంజూరు చేశారన్నారు. ఈ అదనపు భవనాల నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. ఈ ప్రభుత్వం పేదల చదువుల విషయంలో ఎక్కడా ఖర్చుకు వెనుకడుగు వేయలేదన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ తల్లికి వందనం పథకానికి వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ప్రస్తుతం మారు మూల ప్రాంతాల్లో కూడా విద్యాలయాల్ని కూడా అభివృద్ధి చేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు.

# ఎస్డబ్ల్యూపిసి షెడ్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : జిల్లాలో ఎస్డబ్ల్యూపిసి షెడ్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ సెక్టార్, తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 526 ఎస్డబ్ల్యూపిసి షెడ్లు ఉండగా, అందులో 522 షెడ్లు పని చేస్తుండగా, మిగిలిన 4 షెడ్లు పని చేయడం లేదని, వాటిని కూడా పూర్తిగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్డబ్ల్యూపిసి షెడ్లు లేని గ్రామ పంచాయతీలలో వాటిని ఏర్పాటు చేయాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు %౦% గ్రీన్ గార్డ్స్ కి పేమెంట్ పూర్తిగా చెల్లించాలన్నారు. మొత్తం ఎస్డబ్ల్యూపిసి షెడ్లలో ఇంకా 72 చోట్ల విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, 10 చోట్ల వాటర్ కనెక్షన్లు అందించడం, రోడ్డు కనెక్టివిటీ 8 చోట్ల పెండింగ్ ఉందని, వీలైనంత త్వరగా వాటిని కల్పించాలని ఆదేశించారు. ఆయా షెడ్లలో గార్బేజ్ ట్రాన్స్పోర్ట్ వాహనాలు, వర్మీ బెడ్డింగ్, వర్మీ ప్రొడక్షన్ పెండింగ్, వర్మీ అమ్మకాల పెండింగ్ లను వేగవంతంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి మన మిత్ర క్యాంపెయిన్ లో హౌస్ హోల్డ్ పెండింగ్ వెంటనే పూర్తి చేయాలని, మండల, పట్టణ ప్రాంతాల్లో సిటిజన్ ఈకేవైసి, ఎన్పిసిఐ స్టేటస్ లకు సంబంధించిన పెండింగ్ వేగవంతంగా చేపట్టాలన్నారు. ఇనాక్టివ్ లబ్ధిదారులకు సంబంధించి స్కూల్ చిల్డ్రన్ - మదర్ ఎన్పిసిఐ రిపోర్ట్ పెండింగ్ ఉండరాదని, తల్లికి వందనం ఈకేవైసికి సంబంధించి మదర్ ఈకేవైసి పెండింగ్, తల్లి తెలిగింపు, పిల్లల తెలిగింపు ప్రక్రియలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ కు సంబంధించి 100 శాతం అటెండెన్స్ నమోదయ్యేలా పురోగతి తీసుకురావాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి పెండింగ్ సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# 2వేల రూపాయల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన




జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ.2,000 నోట్లను రద్దు చేసిన రెండు సంవత్సరాల తరువాత కూడా రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. ఆర్బీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక డేటాలో ఇందుకు సంబంధించి సమాచారం అందించింది. ఈ రూ. 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని, వంద శాతం ఇంకా తమ వద్దకు చేరలేదని తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మే 19, 2023న రూ.2000 నోట్లను చలామణి నుండి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉందగా, మే 31, 2025న వ్యాపారం ముగిసే సమయానికి ఇది రూ.6,181 కోట్లకు తగ్గిందని %–దీ×% ప్రకటనలో తెలిపింది. ఈ విధంగా మే 19, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ఈ నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్పిడి చేసుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంకు శాఖలలో అందుబాటులో ఉంది. ఇప్పుడు ఈ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 19 ఇష్యూ కార్యాలయాలలో మాత్రమే అందుబాటులో ఉంది. జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను ఇండియన్ పోస్ట్ ద్వారా ఏ ఆర్బీఐ కార్యాలయానికైనా పంపి తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవచ్చు.

**మార్కెట్లో ఇంకా చాలా నోట్లు ఉన్నాయి:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, 2000 రూపాయల నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చినప్పటికీ, రూ. 6,181 కోట్ల విలువైన 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని ఆర్బీఐ పేర్కొంది. 6,181 కోట్ల విలువైన ఈ 2000 రూపాయల నోట్ల సంఖ్య దాదాపు 3 కోట్లు. మీ దగ్గర కూడా రూ.2000 నోటు ఉంటే, మీరు దానిని పోస్ట్ ఆఫీస్ ద్వారా రీఫండ్ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తిరిగి పంపవచ్చు.

## జిల్లా కేంద్రమైన సత్యసాయి జిల్లా పుట్టపర్తికి

# నూతన బస్సులు కేటాయించండి.

బాబా 100 వ జయంతి వేడుకలకు భక్తుల సౌకర్యార్థం అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని వినతి.

కొత్త చెరువు లో అర్ధాంతరంగా ఆగిపోయిన ఇండోర్ స్టేడియం కు పెండింగ్ నిధులు మంజూరు చేయండి.

రాష్ట్ర ఆర్టీసీ రోడ్డు రవాణా, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.



పుట్టపర్తి : భగవాన్ శ్రీ సత్య సాయి బాబా పుట్టపర్తి జిల్లా కేంద్రానికి నూతన ఆర్టీసీ బస్సులు అదనంగా మంజూరు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ఆర్టీసీ రవాణా క్రీడల శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డిని ప్రత్యేకంగా కోరారు. విజయవాడ అమరావతి రాజధాని లోని రాష్ట్ర సచివాలయం లో ఉన్న ఆర్టీసీ రోడ్డు రవాణా క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మంగళవారం ఆయన ఛాంబర్ లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుట్టపర్తి నియోజకవర్గం సత్యసాయి జిల్లాకు ప్రధాన నడి కేంద్రంగా ఉందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి అనేకమంది ఇతర ప్రాంతాల నుండి దేశ విదేశాల నుంచి భక్తులు కాకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్లు ఎస్పీ కార్యాలయానికి హాజరవుతారని రవాణా సౌకర్యం కోసం అదనంగా నూతన ఆర్టీసీ బస్సులను కేటాయించి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కాకుండా ఈ ఏడాది నవంబర్ మాసంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతోత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఆ బాబా వేడుకలకు పుట్టపర్తికి సుమారు పది లక్షల మందికి పైగా భక్తులు విచ్చేసే అవకాశం ఉందని అందుకు తగ్గట్లుగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా ఎమ్మెల్యే విన్నవించారు. అదేవిధంగా బాబా మహా సమాధి దర్శనం కోసం వచ్చే వృద్ధుల సౌకర్యార్థం రెండు విద్యుత్ బ్యాటరీ వాహనాలను సమకూర్చాలని కోరారు. అదేవిధంగా 2014 నుంచి 2019 వరకు కొనసాగిన అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారి ప్రత్యేకత కొత్తచెరువులో మంజూరైన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు నిధులు లేక అర్ధాంతరంగా ఆగిపోయాయని ఈ కూటమి ప్రభుత్వంలో వాటికి నిధులు కేటాయించి త్వరగా పూర్తిచేసేలా చూడాలని క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరిన సమస్యలు తప్పకుండా అమలయ్యేలా చూస్తానని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. కొత్త చెరువులో ఇండోర్ స్టేడియం పూర్తి చేసే విధంగా నిధులు మంజూరు చేస్తామని తెలిపారు అంతేకాకుండా పుట్టపర్తి అభివృద్ధికి తమ శాఖ నుంచి తగిన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అందుకు తగిన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# వరద నీటిలో దూసుకుపోతున్న థార్..


## వైరల్ అవుతున్న వీడియో..!




మన దేశంలో విడుదలైన అన్ని మోడళ్ల కార్లలోనూ మహీంద్ర థార్ కు ఎంతో ప్రత్యేకత ఉంది. పెద్దల నుంచి యువత వరకు దీనికి అభిమానులే. రోడ్డుపై ఈ కారు కనిపించిందంటే చాలు అక్కడే ఆగి చూసేవారు ఎందరో ఉంటారు. మహీంద్ర థార్ కారు గురించి పత్రికల్లో, సోషల్ మీడియాలో ఏ చిన్న వార్త వచ్చినా సరే దానికి వేల సంఖ్యలో వ్యూస్ ఉంటాయి. అలాంటి వార్త ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తెల్లటి రంగులో ఉన్న మహీంద్ర థార్ కారు వరద నీటి వచ్చిన నీటిలో దూసుకుపోతూ కనిపించింది. సుమారు 650 ఎంఎం (0.65 మీటర్ల)లోతు నీటిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించింది. స్టాక్ థార్ 650 ఎంఎం లోతు నీటిలోనూ నడిచే సామర్థ్యం కలిగి ఉందని మహీంద్ర కంపెనీ వెల్లడించింది. ఇటీవల కాలంలో అకాల వర్షాలు భారీ స్థాయిలో కురుస్తున్నాయి. దీంతో రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. నగరాల్లోని రోడ్లన్నీ ముంపునకు గురవుతున్నాయి. అలా వరద నీరు నిండిన ఓ రోడ్డుపై దూసుకుపోతున్న థార్ ఎస్ యూవీ వీడియో వైరల్ గా మారింది. అయితే నిర్ణీత స్థాయికి మించిన నీటిలో ప్రయాణం చేయకూడదని కంపెనీ తెలిపింది. ముఖ్యంగా నీటి మట్టం కారు గ్రిల్ ను మించకూడదు. ఎందుకంటే ఇంజిన్ సక్రమంగా పనిచేయాలంటే గాలి అవసరం. గాలిని లోపలకు తీసుకునేందుకు ఎయిర్ ఇన్ టేక్ ఉంటుంది. ఇంజిన్ సక్రమంగా పనిచేయడానికి అవి చాలా అవసరం. సాధారణంగా వరద నీటిలో నిండిన రోడ్లపై కారు ప్రయాణం చేసినప్పుడు నీరు ఇంజిన్ లోకి ప్రవేశించే ప్రమాదం ఉంది. దీని వల్ల దాని పనితీరుకు ఆటంకం కలుగుతుంది. పిస్టన్ సీజర్ కారణంగా ఇంజిన్ నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ రకమైన స్థితినే హైడ్రో లాక్ అని పిలుస్తారు. ఈ పరిస్థితిలో వాహనం విద్యుత్ భాగాలు పాడైపోతాయి. మహీంద్ర నుంచి విడుదలైన థార్ లైఫ్ స్టైల్ ఎస్ యూవీకి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అన్ని రకాల రోడ్లపై చక్కగా పరుగులు తీస్తుంది. దీని ధర రూ.13.16 లక్షల నుంచి రూ.17.62 లక్షల వరకు ఉంటుంది. ప్రస్తుత మార్కెట్ లో ఉన్న మారుతీ సుజుకి జిమ్నీ, ఫోర్స్ గూర్ఖా తదితర మోడళ్లకు గట్టి పోటీ ఇస్తోంది.

## ఫింగర్ ప్రింట్, ఫేస్ అన్‌లాక్, పిన్.. ఇందులో

# ఏ పాస్‌వర్డ్ ఎక్కువ భద్రతను అందిస్తుంది!




ఫేస్ అన్‌లాక్, వేలిముద్రతో పాటు కొందరు పిన్ కోడ్‌ను కూడా ఉపయోగిస్తారు. వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ ఉపయోగించడం కంటే పిన్ కోడ్‌ను ఉపయోగించడం మరింత సురక్షితం. ఎందుకంటే మీ వేలు లేదా ముఖ గుర్తింపు ను దొంగిలించడం ద్వారా.. ఫోటోలు, వీడియోలు, ముఖ్యమైన పత్రాల నుండి బ్యాంకింగ్ వివరాల వరకు మన మొబైల్ ఫోన్లలో మన వ్యక్తిగతమైనవి చాలా వరకు సేవ్ చేసుకుంటాము. అందువలన ప్రతి ఒక్కరూ ఫోన్ భద్రతను బలంగా ఉంచడానికి ప్రయత్నిస్తారు. భద్రత కోసం కొంతమంది తమ ఫోన్‌ను సురక్షితంగా ఉంచుకోవడానికి వేలిముద్ర, ఫేస్ అన్‌లాక్‌ను ఉపయోగిస్తారు. మరికొందరు పిన్ కోడ్‌ను ఉపయోగిస్తారు. కానీ ఈ మూడు ఎంపికలలో ఏది బలమైన భద్రతను అందిస్తుంది? దీని గురించి తెలుసుకుందాం.

**వేలిముద్ర సెన్సార్:**

నేడు చాలా మంది తమ ఫోన్‌ను లాక్ చేయడానికి ఫింగర్‌ప్రింట్ సెన్సార్‌ను ఉపయోగిస్తున్నారు. దీనికి కారణం సెన్సార్ ఫోన్‌ను త్వరగా అన్‌లాక్ చేస్తుంది. కానీ బలమైన భద్రత కోసం వేలిముద్ర సెన్సార్ మంచి ఎంపిక కాదు. ప్రతి వేలిముద్ర ప్రత్యేకంగా ఉంటుందనేది నిజమే. కానీ మీరు నిద్రపోతున్నప్పుడు ఎవరైనా సెన్సార్‌పై వేలు పెట్టడం ద్వారా మీ ఫోన్‌ను అన్‌లాక్ చేయవచ్చు.

**ఇవే 3 పెద్ద కారణాలు**

**ఫేస్ అన్‌లాక్:**

ముఖ గుర్తింపు సాంకేతికతను కూడా మోసం చేయవచ్చు. 2%=% ముఖ గుర్తింపు ఉన్న సెన్సార్లను సులభంగా మోసం చేయవచ్చు. కానీ 3% స్కానింగ్ ఉన్న స్మార్ట్‌ఫోన్‌లలో (ఐఫోన్‌లు) అలాంటి ప్రమాదం తక్కువగా ఉంటుంది.

**పిన్ కోడ్:**

ఫేస్ అన్‌లాక్, వేలిముద్రతో పాటు కొందరు పిన్ కోడ్‌ను కూడా ఉపయోగిస్తారు. వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ ఉపయోగించడం కంటే పిన్ కోడ్‌ను ఉపయోగించడం మరింత సురక్షితం. ఎందుకంటే మీ వేలు లేదా ముఖ గుర్తింపును దొంగిలించడం ద్వారా పిన్ కోడ్‌ను నకిలీ చేయడం సాధ్యం కాదు. మీరు కొన్ని ప్రత్యేక అక్షరాలతో పాస్‌వర్డ్‌ని ఉపయోగిస్తే మీ ఫోన్ భద్రతను బలోపేతం చేసుకోవచ్చు. పెద్ద అక్షరాలు, చిన్న అక్షరాలు, చిహ్నాలు, సంఖ్యలు బలమైన పాస్‌వర్డ్‌లో ఈ విషయాలన్నీ ఉండాలి. తద్వారా ఎవరైనా పాస్‌వర్డ్‌ను సులభంగా ఛేదించలేరు. మూడు ఎంపికలలో అత్యంత సురక్షితమైన ఎంపిక గురించి ఎంచుకోండి.

## బీఎస్ఎన్ఎల్‌లో కేవలం రూ.147 ప్లాన్‌తో

# 30 రోజుల వ్యాలిడిటీ.. బెనిఫిట్స్ ఇవే




ఈ ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత కాలింగ్, రోజుకు 3% డేటా, రోజుకు 100 లను అందిస్తుంది. డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40 %ఖఎజూం%కి తగ్గుతుంది. ప్రతిరోజూ ఎక్కువ ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారులకు.. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన వినియోగదారుల కోసం అత్యంత చౌకైన ప్లాన్‌ను ప్రారంభించింది. మీరు తక్కువ బడ్జెట్‌లో ఒక నెల మొత్తం వ్యాలిడిటీ ఒక ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, ఈ ప్లాన్ వినియోగదారులకు ఉపయోగకరంగా ఉంటుంది. బీఎస్ఎన్ఎల్ చౌకైన ప్లాన్ రూ. 147 నుండి ప్రారంభమవుతుంది. రూ. 147 ప్లాన్ 30 రోజులు. మీరు ఈ ప్లాన్ ఒక రోజు ధరను పరిశీలిస్తే, అది కేవలం రూ. 5 మాత్రమే. మీరు తక్కువ బడ్జెట్‌లో మంచి రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే ఈ ప్లాన్‌లు మీకు మంచి ఎంపిక కావచ్చు. బీఎస్ఎన్ఎల్ రూ.147, రూ.247, రూ.299 ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రారంభించింది. ఈ మూడు ప్లాన్‌లు 30 రోజుల చెల్లుబాటుతో వస్తాయి. కానీ ప్రయోజనాలు భిన్నంగా ఉంటాయి.

**మహిళలకు షాక్.. భారీగా పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..!**

**రూ.147 ప్లాన్:**

బీఎస్ఎన్ఎల్ రూ.147 ప్రీపెయిడ్ ప్లాన్ 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ లో వినియోగదారులు అపరిమిత వాయిస్ కాలింగ్ సేవను పొందుతారు. దీనితో పాటు 10% డేటా కూడా లభిస్తుంది. 10%డేటా అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40 కి తగ్గుతుంది. ఎక్కువ కాల్స్ చేయాల్సిన, తక్కువ డేటా అవసరమయ్యే వినియోగదారులకు ఈ ప్లాన్ మంచిది.

**రూ. 247 ప్రీపెయిడ్ ప్లాన్:**

247 రూపాయల బీఎస్ఎన్ఎల్ ప్రీపెయిడ్ ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. దీనిలో వినియోగదారులు అపరిమిత కాలింగ్, 50% డేటా, రోజుకు 100 ల సౌకర్యాన్ని పొందుతారు. డేటా అయిపోయిన తర్వాత వేగం మళ్ళీ 40 %ఖఎజూం% కి తగ్గుతుంది. ఈ ప్లాన్ అదనపు ప్రయోజనం ఏమిటంటే ఇందులో బీఎస్ఎన్ఎల్ ట్యూన్స్ సౌకర్యం, రూ.10 టాక్ టైమ్ కూడా ఉన్నాయి.

**వంటగది గ్యాస్ సిలిండర్‌కు ఎరుపు రంగు ఎందుకు ఉంటుంది? అసలు రహస్యం ఇదే?**

**రూ. 299 ప్రీపెయిడ్ ప్లాన్**

రూ.299 ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత కాలింగ్, రోజుకు 3%+ డేటా, రోజుకు 100 %వీూ%లను అందిస్తుంది. డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40ి తగ్గుతుంది. ప్రతిరోజూ ఎక్కువ ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారులకు ఈ ప్లాన్ ప్రయోజనకరంగా ఉంటుంది. మొత్తంమీద బీఎస్ఎన్ఎల్ ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లు వివిధ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. మీకు కాల్స్ మాత్రమే అవసరమైతే రూ. 147 ప్లాన్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. మీకు మరిన్ని డేటా, %వీూ% సర్వీస్ కావాలంటే మీరు రూ. 247 లేదా రూ. 299 ప్లాన్‌లను ఎంచుకోవచ్చు.

# 1000 యూట్యూబ్ వ్యూస్‌కు ఎంత ఆదాయం




ఆదాయాలను చాలా విషయాలు ప్రభావితం చేస్తాయి. అతి పెద్ద తేడా ఏమిటంటే ప్రేక్షకుల దేశం. అమెరికన్, యూరోపియన్ ప్రేక్షకులకు చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, భారతదేశంలో ఇది చాలా తక్కువగా ఉంది. అదే సమయంలో వీడియో అంశం కూడా ముఖ్యమైనది. ఆర్థికం, సాంకేతికత.. నేటి డిజిటల్ యుగంలో వినోదం, ఆదాయానికి ఒక ప్రధాన వేదికగా మారింది. ఎవరైనా తమ ఆసక్తి లేదా నైపుణ్యం వీడియోను ఇంటి నుండే సృష్టించి లో అప్‌లోడ్ చేయవచ్చు. ఆ వీడియో లక్షలాది మందికి చేరుతుంది. అందువల్ల చాలా మంది మనస్సులో ఎప్పుడూ ఒక ప్రశ్న ఉంటుంది: "లో 1000 వ్యూస్‌కు ఎంత ఆదాయం వస్తుంది? ఈ ప్రశ్నకు సమాధానం గురించి అనేక పుకార్లు, ఊహాగానాలు ఉన్నాయి. కానీ మీరు నిజమైన సమాచారం ఏంటో తెలుసుకుందాం.

**అంటే ఏమిటి?**

అంటే "కాస్ట్ పర్ మిల్లె", అంటే 1000 వ్యూస్‌లకు మీరు సంపాదించే డబ్బు. వీక్షకులు వీక్షించే ప్రకటనల ఆధారంగా ఆదాయాన్ని కొలవడానికి ఇది ఉపయోగపడుతుంది. అంటే "క్లిక్‌కి అయ్యే ఖర్చు", ఇది వీక్షకులు ఒక వీడియోపై క్లిక్ చేసినప్పుడు మీకు లభించే మొత్తం డబ్బు. వీక్షకుడు వీడియో మాత్రమే చూస్తే, వర్తిస్తుంది. కానీ వారు దానిపై క్లిక్ చేస్తే, వర్తిస్తుంది. ఈ రెండు మోడల్స్ సృష్టికర్తలకు ప్రాథమిక ఆదాయ వనరులు.

**1000 వ్యూస్‌ల నుండి ఎంత ఆదాయం వస్తుంది?**

1000 వ్యూస్‌లు వస్తే వెంటనే చాలా డబ్బు సంపాదిస్తామనే అపోహ చాలా మందికి ఉంది. కానీ వాస్తవం భిన్నంగా ఉంది. భారతదేశంలో సగటు రూ.20, రూ.150 మధ్య ఉంటుంది. కానీ ఇది కేవలం దాని వ్యూస్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రతి వెయ్యి వీక్షణలకు సగటున 200 నుండి 300 వస్తున్నాయి. కాబట్టి వాస్తవ ఆదాయాలు రూ.5 నుండి రూ.40 మధ్య ఉంటాయి. ఈ రేట్లు ప్రతి ఛానెల్ అంశం, ప్రేక్షకులు, ప్రకటనల ఆకృతిని బట్టి మారుతూ ఉంటాయి.

**ఆదాయాలను ఏది ప్రభావితం చేస్తుంది?**

ఆదాయాలను చాలా విషయాలు ప్రభావితం చేస్తాయి. అతి పెద్ద తేడా ఏమిటంటే ప్రేక్షకుల దేశం. అమెరికన్, యూరోపియన్ ప్రేక్షకులకు చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, భారతదేశంలో ఇది చాలా తక్కువగా ఉంది. అదే సమయంలో వీడియో అంశం కూడా ముఖ్యమైనది. ఆర్థికం, సాంకేతికత, విద్య వంటి అంశాలపై ఎక్కువ ప్రకటనలు ఉన్నాయి. ఇది ఆదాయాన్ని పెంచుతుంది. ఇంకా, వీడియో నిడివి, ఎంగేజ్‌మెంట్ రేటు, థంబ్‌లైన్, టైటిల్ కూడా జనాలను ఆకర్షించడంలో పాత్ర పోషిస్తాయి.


**జబతీతీవఅ 500 రూపాయల నోట్లు కూడా రద్దు అవుతాయా..? ఇవే 3 పెద్ద కారణాలు**

**శీబుబఎవలో డబ్బు సంపాదించడానికి ఇతర మార్గాలు:**

ఒక్కటే సరిపోదు. %శీబుబఎవ% ఆదాయాలకు ఇంకా చాలా ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. స్పాన్సర్ చేయబడిన వీడియోలు బ్రాండ్‌లతో నేరుగా పని చేయడం ద్వారా పొందవచ్చు. అనుబంధ మార్కెటింగ్ ద్వారా సృష్టికర్త మరొక కంపెనీ ఉత్పత్తులకు లింక్‌ను అందిస్తారు. అలాగే కొనుగోళ్లపై కమీషన్ సంపాదిస్తారు. ఛానల్ సభ్యత్వాలు, సూపర్‌చాట్, వస్తువుల అమ్మకం కూడా ముఖ్యమైన వనరులు. అందువల్ల, క్రమం తప్పకుండా, తీవ్రంగా పనిచేసే యూట్యూబర్‌లకు వివిధ ఆదాయ ద్వారాలు తెరిచి ఉంటాయి.

## ఫింగర్ ప్రింట్, ఫేస్ అన్‌లాక్, పిన్.. ఇందులో

# ఏ పాస్‌వర్డ్ ఎక్కువ భద్రతను అందిస్తుంది!




ఫేస్ అన్‌లాక్, వేలిముద్రతో పాటు కొందరు పిన్ కోడ్‌ను కూడా ఉపయోగిస్తారు. వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ ఉపయోగించడం కంటే పిన్ కోడ్‌ను ఉపయోగించడం మరింత సురక్షితం. ఎందుకంటే మీ వేలు లేదా ముఖ గుర్తింపు ను దొంగిలించడం ద్వారా.. ఫోటోలు, వీడియోలు, ముఖ్యమైన పత్రాల నుండి బ్యాంకింగ్ వివరాల వరకు మన మొబైల్ ఫోన్లలో మన వ్యక్తిగతమైనవి చాలా వరకు సేవ్ చేసుకుంటాము. అందువలన ప్రతి ఒక్కరూ ఫోన్ భద్రతను బలంగా ఉంచడానికి ప్రయత్నిస్తారు. భద్రత కోసం కొంతమంది తమ ఫోన్‌ను సురక్షితంగా ఉంచుకోవడానికి వేలిముద్ర, ఫేస్ అన్‌లాక్‌ను ఉపయోగిస్తారు. మరికొందరు పిన్ కోడ్‌ను ఉపయోగిస్తారు. కానీ ఈ మూడు ఎంపికలలో ఏది బలమైన భద్రతను అందిస్తుంది? దీని గురించి తెలుసుకుందాం.

**వేలిముద్ర సెన్సార్:**

నేడు చాలా మంది తమ ఫోన్‌ను లాక్ చేయడానికి ఫింగర్‌ప్రింట్ సెన్సార్‌ను ఉపయోగిస్తున్నారు. దీనికి కారణం సెన్సార్ ఫోన్‌ను త్వరగా అన్‌లాక్ చేస్తుంది. కానీ బలమైన భద్రత కోసం వేలిముద్ర సెన్సార్ మంచి ఎంపిక కాదు. ప్రతి వేలిముద్ర ప్రత్యేకంగా ఉంటుందనేది నిజమే. కానీ మీరు నిద్రపోతున్నప్పుడు ఎవరైనా సెన్సార్‌పై వేలు పెట్టడం ద్వారా మీ ఫోన్‌ను అన్‌లాక్ చేయవచ్చు.

**ఇవే 3 పెద్ద కారణాలు**

**ఫేస్ అన్‌లాక్:**

ముఖ గుర్తింపు సాంకేతికతను కూడా మోసం చేయవచ్చు. 2%ణ% ముఖ గుర్తింపు ఉన్న సెన్సార్లను సులభంగా మోసం చేయవచ్చు. కానీ 3% స్కానింగ్ ఉన్న స్మార్ట్‌ఫోన్‌లలో (ఐఫోన్‌లు) అలాంటి ప్రమాదం తక్కువగా ఉంటుంది.

**పిన్ కోడ్:**

ఫేస్ అన్‌లాక్, వేలిముద్రతో పాటు కొందరు పిన్ కోడ్‌ను కూడా ఉపయోగిస్తారు. వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ ఉపయోగించడం కంటే పిన్ కోడ్‌ను ఉపయోగించడం మరింత సురక్షితం. ఎందుకంటే మీ వేలు లేదా ముఖ గుర్తింపును దొంగిలించడం ద్వారా పిన్ కోడ్‌ను నకిలీ చేయడం సాధ్యం కాదు. మీరు కొన్ని ప్రత్యేక అక్షరాలతో పాస్‌వర్డ్‌ని ఉపయోగిస్తే మీ ఫోన్ భద్రతను బలోపేతం చేసుకోవచ్చు. పెద్ద అక్షరాలు, చిన్న అక్షరాలు, చిహ్నాలు, సంఖ్యలు బలమైన పాస్‌వర్డ్‌లో ఈ విషయాలన్నీ ఉండాలి. తద్వారా ఎవరైనా పాస్‌వర్డ్‌ను సులభంగా ఛేదించలేరు. మూడు ఎంపికలలో అత్యంత సురక్షితమైన ఎంపిక గురించి ఎంచుకోండి.

## సీటు వద్దకే భోజనం.. ఇక ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కూడా.. ఐఆర్‌సీటీసీ కొత్త సర్వీస్



ఆన్‌లైన్‌లో ఆహారం బుక్ అవుతుంది. మీరు వెబ్‌సైట్ ద్వారా స్టాండర్డ్ మీల్ లేదా రైల్ నీర్‌ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. చెల్లింపు డిజిటల్‌గా ఉంటుంది. నగదు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆహారం నిర్ణీత ధరకే లభిస్తుంది. అధిక ఛార్జీలు ఉండవు. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల కోసం గొప్ప, సౌకర్యవంతమైన సేవను ప్రారంభించింది. ఈ ఇ-ప్యాంట్రీ సేవ ఇప్పుడు రైలు సీట్లలో ప్రయాణికులకు శుభ్రమైన, సకాలంలో ఆహారాన్ని అందిస్తుంది. గతంలో ప్రీమియం రైళ్లలో మాత్రమే ఆహారం కోసం ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఈ సౌకర్యం మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కూడా ప్రారంభించారు. ప్రయాణ సమయంలో అధిక ఛార్జీలు, అనధికార విక్రేతలు, నాణ్యత లేని ఆహారం గురించి తరచుగా ఫిర్యాదు చేసే ప్రయాణికులకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. నాణ్యమైన ఆహారంతో పాటు బడ్జెట్ ధరల్లోనే లభించనుంది. ఈ-ప్యాంట్రీ అనేది ప్రారంభించిన డిజిటల్ భోజన బుకింగ్ సౌకర్యం, ఇది మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణికుల సీటు వద్ద భోజనం అందిస్తుంది. కన్ఫర్మ్, లేదా పాక్షికంగా ధృవీకరించిన టిక్కెట్లు ఉన్న ప్రయాణికులు ఈ సేవను పొందవచ్చు. ప్యాంట్రీ కార్ అందుబాటులో ఉన్న రైళ్లలో ఈ సేవ వర్తిస్తుంది.

**500 రూపాయల నోట్లు కూడా రద్దు అవుతాయా..? ఇవే 3 పెద్ద కారణాలు**

**సేవను ఎలా ఉపయోగించాలి?**

టికెట్ బుక్ చేసుకునేటప్పుడు లేదా తరువాత బుక్ చేసిన టికెట్ హిస్టరీ విభాగానికి వెళ్లి ఇ-ప్యాంట్రీ ఆప్షన్‌ను ఎంచుకోండి. బుకింగ్ తర్వాత, మీకు లేదా ఇమెయిల్ ద్వారా మీల్ వెరిఫికేషన్ కోడ్ అందుతుంది. ప్రయాణ రోజున మీ %వీఎజ% కోడ్‌ను చూపించడం ద్వారా మీ సీటు వద్ద భోజనం పొందండి.

**ఈ-ప్యాంట్రీ సేవ ముఖ్య లక్షణాలు:**

ఆన్‌లైన్‌లో ఆహారం బుక్ అవుతుంది. మీరు వెబ్‌సైట్ ద్వారా స్టాండర్డ్ మీల్ లేదా రైల్ నీర్‌ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. చెల్లింపు డిజిటల్‌గా ఉంటుంది. నగదు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆహారం నిర్ణీత ధరకే లభిస్తుంది. అధిక ఛార్జీలు ఉండవు. లైసెన్స్ పొందిన విక్రేతలు మాత్రమే ఆహారాన్ని అందిస్తారు. కోడ్ ద్వారా గుర్తింపును నిర్ధారించడం, సరైన ప్రయాణికుడికి ఆహారాన్ని డెలివరీ చేయడం. ప్రతి ఆర్డర్, పన్ను సమ్మతి డిజిటల్ పర్యవేక్షణ ఉంటుంది. ఆహారం డెలివరీ కాకపోతే డబ్బులు రీఫండ్ అవుతుంది. దానికి సంబంధించిన సమాచారం ఇమెయిల్/వాట్సాప్ ద్వారా ప్రయాణికుడికి అందుతుంది ఈ సేవ భారతదేశంలోనే అత్యంత దూరం ప్రయాణించే రైలు వివేక్ ఎక్స్‌ప్రెస్ (22503/04)తో ప్రారంభించింది. రాబోయే 60 రోజుల్లో మరో 25 రైళ్లలో (100 రాక్‌లు) ఇది అమలు చేయనున్నారు. ఇది విజయవంతం అయిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న ఇతర మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రవేశపెట్టనున్నారు.

## 2వేల రూపాయల నోట్లపై

# రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన




జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ.2,000 నోట్లను రద్దు చేసిన రెండు సంవత్సరాల తరువాత కూడా రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. ఆర్బీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక డేటాలో ఇందుకు సంబంధించి సమాచారం అందించింది. ఈ రూ. 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని, వంద శాతం ఇంకా తమ వద్దకు చేరలేదని తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మే 19, 2023న రూ.2000 నోట్లను చలామణి నుండి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉండగా, మే 31, 2025న వ్యాపారం ముగిసే సమయానికి ఇది రూ.6,181 కోట్లకు తగ్గిందని ప్రకటనలో తెలిపింది. ఈ విధంగా మే 19, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ఈ నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్పిడి చేసుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంకు శాఖలలో అందుబాటులో ఉంది. ఇప్పుడు ఈ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 19 ఇష్యూ కార్యాలయాలలో మాత్రమే అందుబాటులో ఉంది. జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను ఇండియన్ పోస్ట్ ద్వారా ఏ ఆర్బీఐ కార్యాలయానికైనా పంపి తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవచ్చు.

**మార్కెట్లో ఇంకా చాలా నోట్లు ఉన్నాయి:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, 2000 రూపాయల నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చినప్పటికీ, రూ. 6,181 కోట్ల విలువైన 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని ఆర్బీఐ పేర్కొంది. 6,181 కోట్ల విలువైన ఈ 2000 రూపాయల నోట్ల సంఖ్య దాదాపు 3 కోట్లు. మీ దగ్గర కూడా రూ.2000 నోటు ఉంటే, మీరు దానిని పోస్ట్ ఆఫీస్ ద్వారా రీఫండ్ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తిరిగి పంపవచ్చు.

## వరద నీటిలో దూసుకుపోతున్న థార్.. వైరల్ అవుతున్న వీడియో..!




మన దేశంలో విడుదలైన అన్ని మోడళ్ల కార్లలోనూ మహీంద్ర థార్ కు ఎంతో ప్రత్యేకత ఉంది. పెద్దల నుంచి యువత వరకూ దీనికి అభిమానులే. రోడ్డుపై ఈ కారు కనిపించిందంటే చాలు అక్కడే ఆగి చూసేవాళ్లు ఎందరో ఉంటారు. మహీంద్ర థార్ కారు గురించి పత్రికల్లో, సోషల్ మీడియాలో ఏ చిన్న వార్త వచ్చినా సరే దానికి వేల సంఖ్యలో వ్యూస్ ఉంటాయి. అలాంటి వార్త ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తెల్లటి రంగులో ఉన్న మహీంద్ర థార్ కారు వరద నీటి వచ్చిన నీటిలో దూసుకుపోతూ కనిపించింది. సుమారు 650 ఎంఎం (0.65 మీటర్లు)లోతు నీటిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించింది. స్టాక్ థార్ 650 ఎంఎం లోతు నీటిలోనూ నడిచే సామర్థ్యం కలిగి ఉందని మహీంద్ర కంపెనీ వెల్లడించింది. ఇటీవల కాలంలో అకాల వర్షాలు భారీ స్థాయిలో కురుస్తున్నాయి. దీంతో రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. నగరాల్లోని రోడ్లన్నీ ముంపునకు గురవుతున్నాయి. అలా వరద నీరు నిండిన ఓ రోడ్డుపై దూసుకుపోతున్న థార్ ఎస్ యూవీ వీడియో వైరల్ గా మారింది. అయితే నిర్ణీత స్థాయికి మించిన నీటిలో ప్రయాణం చేయకూడదని కంపెనీ తెలిపింది. ముఖ్యంగా నీటి మట్టం కారు గ్రిల్ ను మించకూడదు. ఎందుకంటే ఇంజిన్ సక్రమంగా పనిచేయాలంటే గాలి అవసరం. గాలిని లోపలకు తీసుకునేందుకు ఎయిర్ ఇన్ టెక్ ఉంటాయి. ఇంజిన్ సక్రమంగా పనిచేయడానికి అవి చాలా అవసరం. సాధారణంగా వరద నీటితో నిండిన రోడ్లపై కారు ప్రయాణం చేసినప్పుడు నీరు ఇంజిన్ లోకి ప్రవేశించి ప్రమాదం ఉంది. దీని వల్ల దాని పనితీరుకు ఆటంకం కలుగుతుంది. పిస్టన్ సీజర్ కారణంగా ఇంజిన్ నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ రకమైన స్థితినే హైడ్రో లాక్ అని పిలుస్తారు. ఈ పరిస్థితిలో వాహనం విద్యుత్ భాగాలు పాడైపోతాయి. మహీంద్ర నుంచి విడుదలైన థార్ లైఫ్ స్టైల్ ఎస్ యూవీకి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అన్ని రకాల రోడ్లపై చక్కగా పరుగులు తీస్తుంది. దీని ధర రూ.13.16 లక్షల నుంచి రూ.17.62 లక్షల ఉంటుంది. ప్రస్తుత మార్కెట్ లో ఉన్న మారుతీ సుజుకి జిమ్నీ, ఫోర్స్ గూరా? తదితర మోడళ్లకు గట్టి పోటీ ఇస్తోంది.

## సీతారామం బ్యూటీ పంచుకున్న పోస్ట్ వెనక అర్థమేంటి?



హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ బ్యూటీ కేవలం తెలుగులోనే కాకుండా.. మరాఠీ, హిందీ భాషల్లో కూడా అవకాశాలు దక్కించుకుంటూ ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించుకుంది. తెలుగులో సీతారామం సినిమాతో ఎంట్రీ ఇచ్చి.. తెలుగు ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. తర్వాత హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్, కల్కి 2898 వంటి చిత్రాల్లో అద్భుతంగా నటించి జనాల్ని విపరీతంగా ఆకట్టుకుంది. మృణాల్ అందం, అభినయం, నటనలో మంచి పేరు తెచ్చుకుంది. రీరిలీజ్‌లో సంచలనం సృష్టించిన మహేష్ బాబు 'ఖలేజా' సినిమా.. మొదటిరోజే ఆల్ టైమ్ రికార్డ్ వీటితో పాటుగా ఈ భామ జెర్సీ, టూఫాన్, లస్ట్ స్టోరీస్ 2, హౌస్, గుమ్రాహ్, ఆంక్ మిచోలీ, నందర్ గారు నమస్కారం, సురాజ్య వంటి హిందీ, మరాఠీ, తెలుగు సినిమాల్లో నటించి ప్రేక్షకుల్లో భారీ క్రేజ్ సొంతం చేసుకుంది. అలాగే బాలీవుడ్‌లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. తుహీహీ అనే సినిమాలో నటించి అటు బాలీవుడ్ ప్రేక్షకుల మెప్పు పొందింది. రవి ఉద్యవార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సిద్ధార్థ్ చతుర్వేది ముఖ్యపాత్రలో నటించారు. ఈ సినిమాలో ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకుంది. ఇకపోతే మృణాల్ అటు సినిమాల్లో నటిస్తూనే ఇటు సోషల్ మీడియాలో కూడా ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ నటి సోషల్ మీడియా వేదిక అయిన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టింది. తన స్నేహితురాలితో ఉన్న ఫొటోలు పంచుకుని.. "నువ్వే నా " అని క్యాప్షన్ రాసుకొచ్చింది. దీంతో పోస్ట్ వీక్షించిన జనాలు అంటే మీనింగ్ ఏంటని కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. దీని అర్థం చాలా క్లోజ్ అని అర్థమని మరికొంతమంది అంటున్నారు. మొత్తానికి ఈ సీతారామం బ్యూటీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది

## రీరిలీజ్‌లో సంచలనం సృష్టించిన మహేష్ బాబు 'ఖలేజా' సినిమా..




కరోనా వచ్చిన పోయిన కానుంచి చాలామంది థియేటర్స్‌కు పోవడం లేదు. దీంతో ఈ సమయంలోనే ఇండస్ట్రీలోని పెద్దలు పలు చిత్రాలను ఓటీటీలోకి తీసుకొచ్చారు. ఇక దీంతో గత కొద్ది కాలంగా రీరిలీజ్ ట్రెండ్ కూడా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇంతకుముందు విడుదలైన చిత్రాలనే మరోసారి థియేటర్స్‌లోకి తీసుకువచ్చినప్పటికీ రీరిలీజ్‌లోనూ ఎక్కువ కలెక్షన్లు రాబడుతుండటంతో మేకర్స్ ఆ ట్రెండ్‌ను అలాగే కొనసాగిస్తున్నారు. ఇక ఇలా విడుదలైన సినిమాలు ఇంతకుముందు ఫ్లాప్ అయినప్పటికీ రెండుసారి థియేటర్స్‌లోకి వచ్చాక మాత్రం ఊహించని విధంగా హిట్‌గా నిలుస్తున్నాయి. ఇలా ఎన్నో చిత్రాలు భారీ కలెక్షన్లు రాబట్టి బాక్సాఫీసు వద్ద సంచలనం సృష్టిస్తున్నాయి. మై లేడీ అంటూ ఆ హీరోయిన్‌కు విష్ చేసిన నాగచైతన్య.. సమంతకు ఎప్పుడైనా ఇలా విష్ చేశావా అంటూ దుమ్మెత్తిపోస్తున్న ఫ్యాన్స్ ఎంతోమంది స్టార్ హీరోల మూవీస్ ఇలా రీరిలీజ్‌లోనే దుమ్మురేపాయి. ఇక ఇప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'ఖలేజా' మూవీ మే 30న రీరిలీజ్ అయింది. అనుష్క శెట్టి( కాంబోలో వచ్చిన మూవీ 'ఖలేజా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో కనిపించారు. అయితే దీనిని శింగనమల రమేశ్, సి. కళ్యాణ్ లు సంయుక్తంగా నిర్మించిన చిత్రం ఇది. మణిశర్మ సంగీత దర్శకత్వం వహించాడు. ఈ మూవీ 2010లో విడుదలై ప్రేక్షకులను మెప్పించింది. 'కుబేర' సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చిన మూవీ మేకర్స్.. క్యూరియాసిటీ పెంచుతున్న పోస్టర్ ఇక ఇప్పుడు మరోసారి థియేటర్స్‌లోకి రావడంతో ఆయన అభిమానుల హడావిడి మామూలుగా లేదు. అయితే ఈ సినిమా మొదటి రోజు కలెక్షన్లకు సంబంధించిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రం ఫస్ట్ డేనే ఏకంగా 8.26 కోట్ల కలెక్షన్లు రాబట్టి ఆల్ టైమ్ రికార్డ్ సాధించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక అది చూసిన సూపర్ స్టార్ అభిమానులు మా హీరో అంటే మామూలుగా ఉండదని బాక్సాఫీసు బద్దలు కావడం ఖాయమని అంటున్నారు. అయితే వీకెండ్ రాబోతుండటంతో ఈ కలెక్షన్లు మరింత పెరగనున్నాయి.

## వెంకటేష్, త్రివిక్రమ్ సినిమాలో ఎన్టీఆర్ హీరోయిన్..

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ చివరిగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి గుంటూరు



కారం చేసిన విషయం తెలిసిందే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ ఆశించిన స్థాయిలో పేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. గతంలో మహేష్, త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన అతడు, ఖలేజా లు మంచి విజయాలను అందుకోవడంతో గుంటూరు కారం పై భారీ అంచనాలు పెట్టుకున్నారు అభిమానులు. కానీ ఈ విడుదలైన తర్వాత మిక్స్ టాక్ సొంతం చేసుకుంది. ఇక ఇప్పుడు త్రివిక్రమ్ ఎవరితో చేయనున్నాడు అనేది ఆసక్తికరంగా మారింది. త్రివిక్రమ్ ఇప్పటికే అల్లు అర్జున్ తో చేయనున్నాడు అంటూ వినిపించాయి. ఇప్పటికే అల్లు అర్జున్ తో కలిసి త్రివిక్రమ్ మూడు లు చేశాడు. జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి, అల వైకంఠాపురంలో ల్లో ఈ ఇద్దరి కాంబోలో వచ్చాయి. ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరూ కలిసి నటించనున్నారని టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో చేస్తున్న విషయం తెలిసిందే. ఈ భారీ బడ్జెట్ తో తెరకెక్కనుంది. అలాగే ఎక్కువ సమయం పట్టనుంది. దాంతో త్రివిక్రమ్ మరో హీరోతో చేయడానికి రెడీ అవుతున్నారని టాక్ వినిపిస్తుంది. ఆయన ఎవరో కాదు వెంకటేష్. త్రివిక్రమ్ త్వరలో వెంకటేష్ తో చేయనున్నారని టాక్ వినిపిస్తుంది. గతంలో త్రివిక్రమ్ రచయితగా ఉన్నప్పుడు వెంకటేష్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లు చేశారు. ఇక ఇప్పుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేష్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తుంది. గతంలోనూ వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో వస్తుందని టాక్ వినిపించింది. ఇక ఇప్పుడు ఈ ఇద్దరి కాంబోలో దాదాపు ఓకే అయ్యిందని అంటున్నారు. అంతే కాదు ఈ లో వెంకటేష్ సరసన గ్లామరస్ బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా ఫిక్స్ అయ్యిందని తెలుస్తుంది. ఇప్పటికే ఈ బ్యూటీ ఎన్టీఆర్ డ్రాగన్ లో ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. ఈ చిత్రం ఒక కుటుంబ కథాంశంతో రూపొందనుందని అంటున్నారు. అలాగే ఈ కు ఆనంద్ రావు, కుటుంబరావు అనే టైటిల్స్ పరిశీలిస్తున్నారని తెలుస్తుంది. త్రివిక్రమ్ గత ల మాదిరి కామెడీ కంటెంట్ తో ఈ తెరకెక్కుతోందని అంటున్నారు. ఈ హారిక %ట% హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాణం కానుందని, నిర్మాత ఎస్. రాధాకృష్ణ ఈ ను నిర్మిస్తున్నారని టాక్. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.

# రాజేంద్ర ప్రసాద్ 'షష్టిపూర్తి'

'లేడీస్ టైలర్' సినిమాతో మెప్పించిన రాజేంద్రప్రసాద్, అర్చన.. సుమారు 38 ఏళ్ల తర్వాత మరోసారి కలిసి నటించిన చిత్రం 'షష్టి పూర్తి'. మే 30న ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. పవన్ ప్రభ దర్శకత్వంలో రూపేష్ చౌదరి నిర్మించారు. ఇళయరాజా సంగీతం అందించారు. చిన్న సినిమాగా తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్ పబ్లిక్‌కు బాగా రీచ్ అయింది. ఈ సినిమాతో నిర్మాతగా, హీరోగా రూపేష్ చౌదరి ఎంట్రీ ఇచ్చారు. తనకు మొదటి సినిమానే అయినప్పటికీ మంచి పాయింట్‌తోనే షష్టి పూర్తి కథను ఎంచుకున్నారు. ప్రతి కుటుంబంలో కనిపించే చిన్నచిన్న అలకలు, సంతోషాలు ఎలాంటి అనుభూతిని ఇస్తాయో ఈ సినిమా చూసినవారికి గుర్తుచేస్తాయి. బిడ్డల కోసం తల్లిదండ్రులు చేసిన త్యాగాలు, కన్నవారి పట్ల పిల్లలు చూపించాల్సిన బాధ్యతలు ఎలా ఉండాలో ఈ చిత్రం చూపుతుంది. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు పట్టం కడుతూ.. మంచి కుటుంబ విలువలున్న కథతో ఈ మూవీని రూపొందించారు.



### షష్టి పూర్తి కథేంటంటే?

తల్లిదండ్రుల పెళ్లి చూసే అవకాశం వారి బిడ్డలకి ఉండదు. కానీ, పిల్లలు అనుకుంటే వారు చూడగలిగే పెళ్లి షష్టిపూర్తి ఒక్కటే. కానీ, తల్లిదండ్రులు గొడవలు పడి విడాకులు తీసుకునే స్థాయికి చేరితే ఆ పిల్లల పరిస్థితి ఎలా ఉంటుంది? ఆ నేపథ్యంలోనే షష్టి పూర్తి కథ సాగుతుంది. ఈ కథ హీరో రూపేష్ (శ్రీరామ్)తో మొదలౌతుంది. తన కాలనీలో అత్యంత నీతి, నిజాయితీ ఉన్న ప్రభుత్వ న్యాయవాదిగా ఉంటాడు. తన నిజాయితీ చూసి కాలనీ వాసులకు కూడా చిరాకు వస్తుంది. అందుకు కారణం తన అమ్మకు ఇచ్చిన మాట కోసమే అంటూ ముందుకెళ్తూ ఉంటాడు. కొన్ని కారణాల వల్ల శ్రీరామ్ తన తల్లిదండ్రులు రాజేంద్ర ప్రసాద్ (దివాకర్), అర్చన (భువన)లకు దూరంగా ఒంటరిగానే ఉంటాడు. ఒకరోజు పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో అనుకోకుండా హీరోయిన్ ఆకాంక్ష సింగ్ (జానకి).. శ్రీరామ్ ఇంట్లోకి వెళ్లి దాక్కుంటుంది. అలా వారిద్దరి మధ్య మొదలైన పరిచయం కాస్త ప్రేమగా మారుతుంది. అయితే, తనను పెళ్లి చేసుకోవాలంటే కొన్ని కండీషన్స్ ఉన్నాయని శ్రీరామ్‌కు చెబుతుంది. ఇంత నిజాయితీగా ఉంటే తనకు ఇష్టం ఉండదని సూచిస్తుంది. ప్రియురాలి కోసం తనమీద తల్లి పెట్టుకున్న నమ్మకాన్ని పక్కన పెట్టేసి.. అవినీతి లాయర్‌గా కోర్టులో కేసులు వాదిస్తూ ఉంటాడు. అలా జానకి చెప్పిన ప్రతిపనిని శ్రీరామ్ చేస్తూ ఉంటాడు. అయితే, తను తప్పుడు దారిలో వెళ్తున్నట్లు తన తల్లికి ఎక్కడ తెలుస్తోందోననే భయంతో జానకి చెప్పిన పనులన్నీ చేస్తూంటాడు. ఒకరోజు భువన స్నేహితురాలి కొడుకును ఒక విలన్ గ్యాంగ్ చంపేస్తుంది. ఆ కేసులో తన స్నేహితురాలికి న్యాయం చేయాలని కుమారుడు శ్రీరామ్‌ను భువన కోరుతుంది. అయితే, అప్పటికే జానకి ప్రేమలో ఉన్న శ్రీరామ్.. విలన్ గ్యాంగ్ ఇచ్చిన డబ్బు తీసుకుని తల్లి స్నేహితురాలికి అన్యాయం చేస్తాడు. నిజాయితీగా ఉన్న శ్రీరామ్‌ను జానకి ఎందుకు టార్గెట్ చేస్తుంది..? విలన్ గ్యాంగ్‌తో జానకీకి ఉన్న లింకేంటి.? జానకి కుటుంబానికి శ్రీరామ్ తండ్రి దివాకర్ (రాజేంద్ర ప్రసాద్) చేసిన అన్యాయం ఏంటి..? 30 ఏళ్ల తర్వాత పథకం ప్రకారం రివేంజ్ తీర్చుకునేందుకు జానకీ వేసిన ఎత్తులు ఎలాంటివి..? రాజేంద్ర ప్రసాద్ (దివాకర్), అర్చన (భువన) ఒకే ఇంట్లో 30ఏళ్లుగా వేరువేరుగా ఎందుకు ఉంటున్నారు..? వారి విడాకుల కేసునే శ్రీరామ్ వాదించాల్సిన పరిస్థితికి కారణాలు ఎంటి..? తెలియాలంటే షష్టి పూర్తి సినిమా చూడాల్సిందే.

### ఎలా ఉందంటే?

కొత్త వారిని ఎంకరేజ్ చేస్తేనే వారు మరిన్ని సినిమాలు తీసేందుకు ముందుకు వస్తారు. షష్టి పూర్తి సినిమా కోసం రూపేష్ నిర్మాతగా, హీరోగా ప్రేక్షకులను మెప్పించాడు. సినిమా నిర్మాణ విలువలు చాలా రిచ్‌గా ఉంటాయి. దర్శకుడు ఎంచుకున్న లొకేషన్లు అన్నీ చాలా అందంగా తెరపై కనిపిస్తాయి. రూపేష్‌కు మొదటి సినిమా అయినప్పటికీ కథలో పెద్దగా బలం లేనప్పటికీ సింగిల్ హ్యాండ్‌తో నడిపించాడు. ఆకాంక్ష సింగ్ (జానకి)తో రూపేష్ కాంబినేషన్స్ సీన్లు చాలా బాగుంటాయి. సినిమా ప్రారంభం పెద్దగా ఆకట్టుకోకపోయినా తర్వాత మెల్లగా ప్రేక్షకుడు కనెక్ట్ అవుతాడు. షష్టిపూర్తి సినిమా టైటిల్ పెట్టడం వల్ల సినిమా అంతా కుటుంబం చుట్టే తిరుగుతుంది అనుకుంటారు. కానీ, దర్శకుడు ఆ ట్రాక్‌ను తప్పించి ఫస్ట్ పార్ట్ అంతా లవ్ స్టోరీతో నడిపించాడు. రెండో పార్ట్‌లో రాజేంద్రప్రసాద్, అర్చనల ప్రేమ కథతో పాటు స్నేహం గురించి చూపాడు. అయితే, టైటిల్‌కు తగ్గట్లు సినిమా లేదనిపిస్తుంది. ఇదే పెద్ద మైనస్ కావచ్చు కూడా.. మొదటి భాగంలోనే రాజేంద్రప్రసాద్, అర్చనలకు కాస్త ప్రాధాన్యత ఇచ్చింటే బాగుండు అనిపిస్తుంది. దీంతో ప్రేక్షకుడు కూడా వారి ఎంట్రీ కోసం ఎదురుచూస్తూ ఉండాల్సిన పరిస్థితి ఎదురౌతుంది. ఆపై విలన్ గ్యాంగ్‌తో జానకీకి ఉన్న కనెక్షన్‌ను తెరపై చూపించడంలో దర్శకుడు విఫలం అయ్యాడు. కథలో ప్రతి పాత్ర వెంటనే తమ అభిప్రాయాన్ని మార్చుకోవడం వారిలో మార్పు వచ్చినట్లు తెరపై చూపించడం పెద్దగా కనెక్ట్ కాలేదు. రూపేష్, ఆకాంక్ష సింగ్‌ల మధ్య వచ్చే సీన్లు ప్రేక్షకులను బాగా ఎంటర్‌టైన్ చేయడంతో వారిద్దరి మధ్య ఇంటర్వెల్ సమయంలో వచ్చే ట్విస్ట్ అదిరిపోతుంది. ఆపై రాజేంద్రప్రసాద్, అర్చనల నుంచి వచ్చే సీన్లు ఎమోషనల్‌గా ప్రేక్షకుడు కనెక్ట్ అవుతాడు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో 15 నిమిషాల పాటు రన్ అయ్యే కోర్టు డ్రామా సీన్‌కు ఫిదా అవుతారు.

### ఎవరెలా చేశారంటే?

ఈ సినిమాలో ప్రధాన బలం రాజేంద్రప్రసాద్, అర్చనల నటనే.. కొత్తవారితో వారు నటిస్తున్నప్పటికీ తమదైన స్టైల్లో మెప్పించారు. ఆపై హీరో రూపేష్, ఆకాంక్ష సింగ్‌ల జోడీ అభినందనీయంగా ఉంటుంది. సీనియర్స్ నటులకు పోటీగా తమ సత్తా చూపారు. ఎక్కడా కూడా ఇదే మొదటి సినిమా అనే సందేహం రాకుండా మెప్పించారు. దర్శకుడు ఇంకాస్త కథలో మార్పులు చేసి ఉంటే బాగుండు. సినిమాలో అచ్యుత్ కుమార్, మురళీధర్ గౌడ్, చలాకీ చంటి వంటి మంచి నటులు ఉన్నప్పటికీ వారిని సరైన విధంగా ఉపయోగించుకోలేదనిపిస్తుంది. ఇళయరాజా సంగీతానికి పేరు పెట్టాల్సిన పనిలేదు. ఆయన కేవలం పాటలకు మాత్రమే మ్యూజిక్ ఇచ్చినట్లు ఉన్నారు. బీజీఎం స్కోర్ పెద్దగా ఆకట్టుకోలేదు. డైలాగ్స్‌కు ఇంకాస్త పదును పెట్టింటే బాగుండు. బడ్జెట్ మేరకు నిర్మాణ విలువలు బాగున్నాయి. ఒక హీరోగా, నిర్మాతగా రూపేష్ పూర్తిగా విజయం సాధించాడు.

# భైరవం మూవీ రివ్యూ

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్.. ఈ ముగ్గురు హీరోల ఖాతాలో హిట్ పడి చాలా కాలమైంది. ఈ మధ్యకాలంలో వీరి నుంచి సినిమాలే రాలేదు. చాలా గ్యాప్ తర్వాత ఈ ముగ్గురు కలిసి ఒకే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. అదే భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వం వహించారు. తమిళ బ్లాక్ బస్టర్ 'గరుడన్' తెలుగు రీమేకే ఈ భైరవం. టాలీవుడ్ ప్రేక్షకులకు నచ్చేలా కొన్ని మార్పులు చేసి సినిమాను తెరకెక్కించామని మేకర్స్ చెప్పారు. మరి ఆ మార్పులలో తెలుగు ఆడియన్స్‌ని మెప్పించారా లేదా? సినిమా ఎలా ఉంది? రివ్యూలో చూద్దాం.




### భైరవం కథేంటంటే..?

తూర్పు గోదావరి జిల్లా దేవిపురం గ్రామానికి చెందిన గజపతి(మనోజ్), వరద(నారా రోహిత్),శీను(బెల్లంకొండ సాయి శ్రీనివాస్) ముగ్గురు ప్రాణ స్నేహితులు. ఆ ఊరి వారాహి అమ్మవారి దేవాలయ ట్రస్టీగా ఉన్న నాగరత్నమ్మ(జయసుధ) మరణించడంతో అనుకోకుండా ఆ ఆలయ ధర్మకర్త బాధ్యతలు శీను చేతికి వస్తాయి. ఆ గుడి ఆస్తులపై మంత్రి వెదురుమల్లి కన్నుపడుతుంది. ఎలాగైనా గుడి భూమికి సంబంధించిన పత్రాలను దక్కించుకోవాలని కుట్ర పన్నుతాడు.మంత్రి చేసే కుట్రను అడ్డుకొని భూమికి సంబంధించిన పత్రాలను వరద తన దగ్గర పెట్టుకుంటాడు. భార్య నీలిమ(ఆనంది) ఒత్తిడితో గజపతి ఆ గుడి పత్రాలను మంత్రికి ఇస్తానని ఒప్పుకుంటాడు. ఈ విషయం వరదకు తెలుస్తుంది. ఆ తర్వాత ఏం జరిగింది? గుడి ఆస్తులను కాపాడేందుకు వరద ఏం చేశాడు? గజపతి మాట వింటూనే వరద ఫ్యామిలీని శీను ఎలా రక్షించాడు. గజపతి గురించి శీనుకు తెలిసిన నిజం ఏంటి? మంత్రి చేసిన కుట్ర కారణంగా ముగ్గురు స్నేహితుల మధ్య ఎలాంటి సమస్యలు వచ్చాయి. అమ్మవారి పూనకం వచ్చే శీను.. న్యాయం కోసం చివరకు ఏం చేశాడు? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

### ఎలా ఉందంటే..




ప్రేక్షకులు ఓటీటీలకు అలవాటు పడిన తర్వాత రీమేక్ చిత్రాలు రావడం తగ్గిపోయాయి. ఓ మంచి సినిమా ఏ భాషలో వచ్చినా సరే ఓటీటీల పుణ్యమా అని అన్ని ప్రాంతాల ప్రేక్షకులు చూసేస్తున్నారు. అలాంటి సమయంలో తమిళ బ్లాక్ బస్టర్ గరుడన్‌ని తెలుగులో రీమేక్ చేశాడు దర్శకుడు విజయ్ కనకమేడల. ఇది ఓ రకంగా పెద్ద సాహసమే. కానీ దానికి తగిన న్యాయం చేయలేకపోయాడు దర్శకుడు. ఒరిజినల్ సినిమాలోని ఎమోషన్‌ని ఇందులో క్యారీ చేయలేకపోయాడు. కథలో ఆయన చేసిన చిన్న చిన్న మార్పులే దీనికి కారణం. ముగ్గురు హీరోలను మేనేజ్ చేయడంలో సక్సెస్ అయ్యాడు కానీ సెంటిమెంట్స్‌ని పండించే విషయంలో తడబడ్డాడు.ఒరిజినల్‌లో బెల్లంకొండ పాత్రను సూరి పోషించాడు. ఆయనకున్న ఇమేజ్‌కి ఆ పాత్ర కొత్తగా అనిపించింది. కానీ బెల్లంకొండకు ఇక్కడ ఉన్న ఇమేజ్ వేరు. దీంతో ఆ పాత్రలో ఆయన ఒదిగినట్లుగా కాకుండా నటించినట్లుగానే అనిపిస్తుంది. అలాగే మనోజ్ పాత్ర కూడా. ముగ్గురు హీరోలకు ఎలివేషన్స్ ఇవ్వడంపైనే దర్శకుడు ఎక్కువ దృష్టి పెట్టాడు. అమ్మవారి ట్రాక్‌ని కూడా సరిగా వాడుకోలేకపోయాడు. సినిమా ప్రారంభం కాస్త ఆసక్తికరంగానే ఉంటుంది. గుడి నేపథ్యంతో పాటు ముగ్గురు హీరోల పరిచయం తర్వాత కథనం నెమ్మదిగా సాగుతుంది. శీను-వెన్నెల(అతిథి శంకర్) లవ్ ట్రాక్ అంతగా ఆకట్టుకోలేదు. ఇంటర్వెల్ ముందు వచ్చే యాక్షన్ సీన్ ఆకట్టుకునేలా ఉంటుంది. ఇక సెకండాఫ్‌లో కథనం సాగదీసినట్లుగా ఉంటుంది. గరుడన్ చూసిన వారికి ట్విస్టులు కూడా తెలుస్తాయి కనుక.. అవి కూడా ఆకట్టుకోలేవు. ఇక గరుడన్ చూడని ప్రేక్షకులకు మాత్రం కొన్ని ట్విస్టులు ఆకట్టుకుంటాయి. క్లైమాక్స్ బాగుంటుంది.

### ఎవరెలా చేశారంటే..

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్, రోహిత్..ముగ్గురూ టాలెంటెడ్ నటులే. మంచి పాత్రలు పడాలేకానీ రెచ్చిపోయి నటిస్తారు. భైరవంలోనూ వారి వారి పాత్రల్లో ఒదిగిపోయారు. బెల్లంకొండ శ్రీనివాస్‌కి ఈ సినిమా ప్లస్ అవుతుందని చెప్పాలి. శీను పాత్రలో ఆయన జీవించేశాడు. ముఖ్యంగా క్లైమాక్స్‌లో వచ్చే పూనకాల సీన్‌లో అదరగొట్టేశాడు. నెగెటివ్ షేడ్స్ ఉన్న గజపతి వర్మగా మనోజ్ తనదైన నటనతో ఆకట్టుకున్నాడు. యాక్షన్ సీన్లలో బాగా నటించాడు. ఇక నారా రోహిత్ తన పాత్రకి న్యాయం చేశాడు. హీరోయిన్లు అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై తమ తమ పాత్రల పరిధిమేర నటించారు. వెన్నెల కిశోర్ , జయసుధతో పాటు మిగిలిన నటీనటులు తమ పాత్రల పరిధిమేర నటించారు. సాంకేతికంగా సినిమా పర్వాలేదు. శ్రీచరణ్ పాకాల పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు ప్లస్ అయింది. తనదైన బీజీఎంతో కొన్ని సీన్లకు ప్రాణం పోశాడు. సినిమాటోగ్రఫీ బాగుంది. ఎడిటర్ తన కత్తెరకు ఇంకాస్త పని చెప్పాల్సింది. సెకండాఫ్‌లోని కొన్ని సీన్లను మరింత క్రిస్పీగా కట్ చేయాల్సింది. నిర్మాణ విలువలు బాగున్నాయి.

## చేసిన సినిమాలు తక్కువే.. క్రేజీ మాత్రం పీక్స్.. రూ.164 కోట్లకు యజమాని..

కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో సినీతారల చిన్ననాటి ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. తాజాగా ఓ టాలీవుడ్ హీరోయిన్ చైల్డ్ హుడ్ పిక్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పైన ఫోటోను చూశారు కదా. అందులో కనిపిస్తున్న చిన్నారి ఇప్పుడు తెలుగు హీరో సతీమణి. అచ్చ తెలుగు అమ్మాయి. అయినప్పటికీ హిందీ భాషలోనే సినీరంగప్రవేశం చేసింది. తెలుగు,తమిళం, హిందీ భాషలలో పలు చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇంతకీ ఈ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా..? ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అందం, అభినయంతో కట్టిపడేసింది. విభిన్నమైన లను ఎంచుకుంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. నటనకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ శోభిత ధూళిపాళ్ల. ఈరోజు (మే 31) శోభిత పుట్టినరోజు. 2016లో 'రామన్ రాఘవ్ 2.0' చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రానికి అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలైంది.శోభితా ధూళిపాళ 2013 సంవత్సరంలో 'మిస్ ఇండియా ఎర్త్' టైటిల్ గెలుచుకుంది. మోడలింగ్ ప్రపంచం నుండి నటనలోకి అడుగుపెట్టిన తొలి నాళ్లల్లో హిందీలోనే ఎక్కువ లు చేసింది. వరుసగా నాలుగు హిందీ చిత్రాలలో నటించినప్పటికీ అన్ని బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయ్యాయి. గూడాచారి, మేజర్ చిత్రాలతో తెలుగులోకి



ఎంట్రీ ఇచ్చింది. 2019లో విడుదలైన 'మేడ్ ఇన్ హెవెన్' వెబ్ సిరీస్ ద్వారా ఆమె ప్రేక్షకులలో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకుంది. అనిల్ కపూర్, ఆదిత్య రాయ్ కపూర్ నటించిన 'ది నైట్ మేనేజర్' చిత్రానికి శోభిత ప్రశంసలు అందుకుంది. శోభిత 2016 నుండి మొత్తం 13 లు, 3 సిరీస్‌లలో పనిచేసింది. శోభితా ధూళిపాళ 2024లో 'మంకీ మ్యాన్' చిత్రంతో హాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. దేవ్ పటేల్ దర్శకత్వం వహించిన 'మంకీ మ్యాన్' చిత్రం నటిగా ప్రశంసలు అందుకుంది. ఇప్పటివరకు కేవలం 13 చిత్రాల్ల నటించింది. ఒక్కో కు 70 లక్షల వరకు పారితోషికం తీసుకుంటుంది. అలాగే బ్రాండ్స్ ఎండార్స్మెంట్ కోసం రూ.10 కోట్లు తీసుకుంటుంది. నివేదికల ప్రకారం శోభిత ఆస్తులు రూ.164 కోట్లు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com